స్థాపితం 1925 రిజిస్టర్డు నెం. H 45

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 306 :: హైదరాబాద్ 8-12-1960 గురువారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

యు, పి. ముఖ్యమంత్రి పోర్టుఫోలియోలు

లక్నో, డిసెంబర్ 7

నేడు ప్రమాణస్వీకారంచేసిన ఉత్తరప్రదేశ్ మంత్రివర్గములో ముఖ్యమంత్రి సాధారణ పరిపాలన, ప్లానింగ్, పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి, సమాచార, ఆర్థిక, ఆహార వైద్యప్రజారోగ్య పబ్లిక్ వర్క్స్, దేవాదాయ, అటవీ, కార్మిక శాఖల్ని స్వీకరించారు. మిగిలిన పోర్టుఫోలియోలలో శ్రీహనుకుంసింగ్‌కు న్యాయ రెవిన్యూ, కాంధికీక పునరావాస శాఖలు, శ్రీచరణ్ సింగ్‌కు హోం, వ్యవసాయ పశుపోషణశాఖలు కేటాయించబడినవి.

ఎమ్మిగనూరులో పొగాకుపంట పరిశీలనా కేంద్రం

హైదరాబాద్, డిసెం 7:- ఎమ్మిగనూరులో ఒక పరిశీలనా కేంద్రాన్ని, తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో బోర్గంపహాడ్ వద్ద వర్జీనియా పొగాకు పరిశోధనా కేంద్రాన్ని, ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు పొగాకు పంట అభివృద్ధి యూనిట్లనూ వెలకొల్పడం, ఒంగోలులో పొగాకు పంట విస్తరణ పథకాన్ని అమలుజరపడం, ప్రదర్శనలకూ, యితర ప్రయోగాలకూ విత్తనాలనూ ఎరువులనూ ఉచితంగా సప్లయి చేసే పథకం ప్రవేశపెట్టడం- ఇవి భారత కేంద్ర పొగాకు సంఘం చేసిన ప్రధానమైన సిఫార్సులు. ఈ సంఘం 28వ వార్షిక సమావేశం యిక్కడ జూబిలీ హాలులో జరిగింది. భారత ప్రభుత్వం వ్యవసాయ కమీషనరు డా॥ జె.ఎస్. పటేల్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

నదీ జలాల వివాదంతో కాంగ్రెస్ అధ్యక్షుని అభిప్రాయాలు

చెల్లించగల్గిన వారిపైనే అదనపు పన్నులు

విధించబడాలని రాష్ట్రశాసనసభలో రెండోరోజు చర్చలో శ్రీసుందరయ్య సూచన

హైద్రాబాద్, డిసెం 7

రాష్ట్ర తృతీయ పంచవర్ష ప్రణాళికపై చర్చను ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు కొనసాగించినప్పుడు ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య నిన్నటి ప్రసంగాన్ని కొనసాగిస్తూ ము సాయి దా ప్రణాళిక ప్రకారం ప్రభుత్వం అదనపు పన్నులు ఋణాల ద్వారా రు. 58 కోట్లను సమకూర్చుకోవలసి ఉందనీ, అదనపు పన్నుల్ని విధించేటప్పుడు అభారాన్ని భరించలేని ప్రజల్ని మినహాయించాలనీ అన్నారు.

పట్టణాలలో నెలకు రు. 150 నుండి 200 జీతం వచ్చేవారు, గ్రామాలలో 5 ఎకరాల తరి భూమి ఉన్నవారు యీ అదనపు పన్నుల భారానికి గురికారాదన్నారు. మనిషి చెల్లించే శక్తిని బట్టి అదనపు పన్నుల్ని వేయాలన్నారు.

భూసంస్కరణల వలన భూములు లేని రైతులందరకూ అధమం ఎకరం భూమియివ్వాలనీ, అప్పుడేవ్యవసాయోత్పత్తి పెరగ గలదనీఅన్నారు.

శ్రీ పి. రాజగోపాల్ నాయుడు (స్వతంత్ర) ప్రథమ ద్వితీయ ప్రణాళికలలో జీవనవ్యయ ప్రమాణం పెరిగిపోయి, గ్రామీణ ప్రాంతంలో నిరుద్యోగం ఎక్కువైనదన్నారు.

శ్రీ కడప కోటిరెడ్డి, (కాం) వ్యవసాయ దేశం పటారు. 150 కోట్ల విలువైన తిండి గింజల్ని దిగుమతి చేసుకోవలసి రావడం ఆశ్చర్యకరమన్నారు. వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి తగు శ్రద్ధవహించబడటం లేదన్నారు.

కోరంలేక సమావేశం రద్దు

తృతీయ ప్రణాళిక ముసాయిదాపై చర్చకు నేటిమధ్యాహ్నం 3-30కు సమావేశం కావలసి ఉన్న రాష్ట్ర శాసనసభ కోరం లేక సమావేశం కాలేదు.

3-30కు బెల్ అయ్యే సరికి సభలో 19 మంది సభ్యులే ఉన్నారు. బెల్ రెండవసారి కూడ మ్రోగించబడినా ఎవరూ రాలేదు.

స్పీకర్ డా॥ కాళేశ్వరరావు అంతట సభను రేపు ఉదయం 9 గంటల వరకూ వాయిదా వేశారు.

లిటిల్ ఫ్లవర్ హైస్కూల్

లిటిల్ ఫ్లవర్ హైస్కూలు క్రీడోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ ఆ స్కూలు బొన్నశ్యానికి హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషను కమీషనర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి జోహారు అర్పించారు.

ఆపాఠశాల గతసంవత్సరం హైస్. ఎస్. సి. పరీక్షలో మొదటి నాలుగు స్థానాల్నీ పొందడమే గాక 100 శాతం ఫలితాల్ని సాధించినదని ఆయనన్నారు.

ప్రిన్సిపాల్ నివేదికను చదివారు. శ్రీమతిశాస్త్రి ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతుల్నిపంచారు.

పారిశ్రామిక ఉత్పత్తి

హైద్రాబాద్, డిసెం 7

గడచిన సెప్టెంబరు మాసంలో రాష్ట్రంలోని కొన్ని పరిశ్రమలలో ఉత్పత్తి క్రిందివిధంగా ఉన్నది.

ప్రత్తినూలు 31,21,000 పౌనులు; వస్త్రాలు 17,63,000 గజాలు; జనపనార 2809 టన్నులు; రేయాన్ (నూలు-8,60,000పౌనులు, వస్త్రాలు-4,50,000 గజాలు), ఎరువులు ఎముకలపొడి- 279 టన్నులు; రసాయనికం- 952 టన్నులు.) అమ్లజని 9,18,000 ఘ. అడుగులు; డి.అసిటలన్ 1,77,000 ఘ. అడుగులు; గంజి 256 టన్నులు, అగ్గిపెట్టెలు- 7509 గ్రోసులు; సబ్బు 25 టన్నులు; సిమెంటు రేకులు 2011 టన్నులు; గ్లాసు 175 టన్నులు; సిమెంటు 61489 టన్నులు, బొగ్గు 2,05,000 టన్నులు; కాగితం 2494 టన్నులు; సిగరెట్లు 5331 లక్షలు; ఉప్పు 2,00,000 మణుగులు.

చేతిపని పరిశ్రమల అభివృద్ధి

కర్నూలు, డిసెంబర్ 7

దేశంలో చేతివృత్తుల పరిశ్రమాభివృద్ధి జరిగినప్పుడే ఆర్థికాభివృద్ధిజరుగుతుందని నిన్నటిరోజున కర్నూలుపట్టణములో వాణిజ్య పరిశ్రమల శాఖ ఏర్పాటు చేసిన చేతి వృత్తుల ప్రదర్శనమునుప్రారంభిస్తూ జిల్లాసెషన్సుజడ్జి శ్రీ సి. జగన్నాథాచార్యులుతెల్పారు

జిల్లాలోని అన్నిరకాల చేతివృత్తుల పరిశ్రమల ప్రదర్శనశాలలు ఏర్పాటు చేశారు.

తర్వాత స్థానిక పరిశ్రమల శాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ సి. ఆర్. దెసికన్ స్వాగతంతెల్పారు. సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షులు శ్రీ పి. కేశవరావు; కూరగాయల పరిశోధనాధికారి శ్రీ సత్యనారాయణమూర్తి చేతివృత్తుల పరిశ్రమలను గురించి మాట్లాడారు.

తదనంతరం వినోద ప్రదర్శనములు ప్రదర్శింపబడినవి.

శ్రీ డి.రంగయ్యకు స్వాగతము

భారతీయ ఆదిమజాతి సేవక సంఘ కార్యాలయ కార్యదర్శి శ్రీ డి. రంగయ్య న్యూఢిల్లీనుండి గత 5 న కర్నూలు పట్టణమునకు విచ్చేసిన సందర్భములో రాయలసీమ ట్రైబ్ అదిమ నివాసుల సంఘ అధ్యక్షులు శ్రీ జి. యి. బహద్దూర్, యి. గంగన్న; శ్రీ బుక్కా రామానయ్య ఘనమయిన స్వాగతమిచ్చారు.

రాఘబోయినగూడెంలో 20 పుట్ల ధాన్యం దోపిడి

(మా. వి.)

ఇల్లెందు, డిసెం 7

ఇల్లెందు తాలూకా రాఘబోయిన గూడెం గ్రామంలో శ్రీ కేసేటిని అప్పయ్య మొదలగువారల వరిపంటను అక్రమముగా దోచుకొనుట జరిగినది. దోపిడిసందర్భంలో అప్పయ్య వగైరాలు యింటివద్ద లేరు. ఈ సమయం చూచి ఒక ప్లాను ప్రకారంగా వ్యవహారాన్ని కొనసాగించారు. దాదాపు 20పుట్లకుపైగా దోచుకొనినారని అనుకుంటున్నారు. యింతేకాక నష్టములకు గురియైన శ్రీ కె. అప్పయ్య తుంబర్ల దేవదాసు బెంజమన్ మున్నగువారలకు ప్రాణహాని కలిగించే ప్రయత్నంకూడా వున్నట్లు తెలుస్తుంది.

పరిస్థితులు టెలిగ్రాంల ద్వారా ఐ.జి.పి. మున్నగువారలకు తెలుపబడినవి.

వినోబాజీ కాలనీలో స్కూలు ఏర్పాటు

ఇల్లెందులో ఆచార్య వినోబాజీ పేర ఒక కాలనీ సోషియల్ సర్వీస్ డిపార్టుమెంటువారు నిర్మించారు. ఈ కాలనీలో వున్నవారంతా హరిజనులు. ఇచ్చట బీద హరిజన పిల్లలు సుమారు 80మంది వరకూ వున్నారు. స్కూలు ఏర్పాటు లేని కారణాన పిల్లలు విద్యనభ్యసించజాలకున్నారు. విద్యా శాఖాధికారులు స్కూలును ఏర్పాటుచేసిన ఎడల పిల్లలు అంతా స్కూలులో చేరుటకు అవకాశములు ఏర్పడును. స్కూలు ఏర్పాటునకు గాను ఒకగృహమును కూడా నిర్మించారు. విద్యా శాఖాధికారులు బీద హరిజనుల నిమిత్తం ఉపాధ్యాయుడిని ఏర్పాటుగావించి స్కూలునడుపు ఆవశ్యకత ఎంతైనాకలదు. విద్యావశ్యకతదృష్ట్యా స్కూలు కాలనీలో ఏర్పాటు జరుగాలని ఆలేటి సోమయ్య (అగ్గనైజరు, హరిజన సేవా సంఘం) కోరుతున్నారు.

ద్వితీయ ప్రణాళికక్రింద రేడియో ప్రసార సౌకర్యాలు

న్యూఢిల్లీ, డిసెం 7

ద్వితీయ ప్రణాళికా కాలంలో రేడియో ప్రసార సౌకర్యాల కల్పనకు కేటాయించబడిన మొత్తం పూర్తిగా ఖర్చుపెట్టబడలేదని కేంద్ర సమాచార రేడియో శాఖామంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ లోకసభలో శ్రీ తంగమణి అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం తెలుపుతూ తెలియజేశారు. ప్రసార సౌకర్యాల అభివృద్ధికి ద్వితీయ ప్రణాళికలో రూ. 8 కోట్లు కేటాయించబడగా, దాదాపు రూ. 180 లక్షలు యింకా మిగిలిపోతుందని అంచనా అని ఆయన వెల్లడించారు.

"1951 ఒప్పందం ఎంతవరకు సక్రమమైనదో ముందు తేల్చాలి"

అవసరమైతే మధ్యవర్తిత్వం లేదా సుప్రీంకోర్టు జడ్జిచేత పరిశీలింపచేయించవచ్చని వివరణ

హైద్రాబాద్, డిసెంబర్ 7

అంతర్రాష్ట్రీయ నదులగు కృష్ణా గోదావరుల జలాలసమస్య సులభంగానే పరిష్కరించుకోవచ్చునని 1951 లో చేసుకొనబడిన ఒప్పందం సక్రమమైనదా? కాదా తేల్చుకుంటే సరిపోతుందని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీసంజీవరెడ్డి ఇక్కడఅన్నారు.

1951 ఒప్పందం సరియైనదయితే దాన్ని మార్చడం సబబు కాదని ఒక తడవ ఖరారైన ఒప్పందాలను క్షణ క్షణానికి మారుస్తూ ఎవరూ కూర్చోరని వివరన్నారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ నదీజలాల ఒప్పందం సరియైనది కానిది తేల్చడానికి ఎన్నో మార్గాలున్నాయన్నారు. స్నేహపూర్వకంగా విచారించుకోవచ్చునని మూడవ పక్షానికి నివేదించవచ్చునని లేదా? భారత ప్రభుత్వ న్యాయశాఖకుగాని లేక సుప్రీంకోర్టు జడ్జికిగాని నివేదించవచ్చునని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

"కావలసినదల్లా ఈ వ్యవహారము స్నేహపూర్వకంగా పరిష్కృతము కావాలి. ఈ నదీ జలాలకు సంబంధించిన రాష్ట్రాలన్నీ ఒక దేశములోని భాగాలు. అంతా వీనివల్ల లాభపడవలసినదే" అని అన్నారు.

కొన్ని పత్రికలలో ప్రచురింపబడినటులు ఈనదీజలాల వివాదంలో మీరు మధ్యవర్తిత్వాన్ని ప్రతిపాదించారా? అని ఒకరు అడుగగా మొదలుతేల్చవలసినదల్లా 1951 ఒప్పందము ఎంతవరకు సక్రమైనదో తేల్చుకోవడమని మధ్యవర్తిత్వానికి నివేదించాలనే సలహాను కొందరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్లమెంటు సభ్యులు సూచించారని అన్నారు.

కాంగ్రెస్ వాదులలో ఐక్యత

కొన్ని రాష్ట్రాలలోని కాంగ్రెస్ వాదుల మధ్య ఉత్పన్నమయిన విభేదాలు సర్దుబాటు కాగలవని ఆశించారు.

1962 జనరల్ ఎన్నికలకై ఇంతవరకు వివిధ రాష్ట్రాలలో కాంగ్రెస్ అభ్యర్థులు దేశవ్యాప్తన్ని నియోజక వర్గాలలో సరియగు అభ్యర్థుల ఎంపికకై తొలుత శ్రద్ధ తీసుకోబడుతుందని ఈ నియోజకవర్గాలలో పోటీ చేయగల కాంగ్రెసు అభ్యర్థుల లిస్టు 1961 జూన్ జూలైలవరకు సిద్ధం చేయబడగలదని శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

కేరళలో మిశ్రమ మంత్రివర్గం సరిగానే పనిచేస్తున్నదన్నారు. పి.సి.సి. అధ్యక్షులు వల్లంరాజు తమ మంత్రిత్వానికి ఎప్పుడు రాజీనామా ఇస్తారు. అని ప్రశ్నింపగా రెండు పదవులనూ నిర్వహించడానికి వీలులేదని ఐదేళ్ళన్నాళ్ళలోగా మంత్రిత్వానికి రాజీనామా ఇవ్వాలి అనే విషయం సర్దుబాటుకు సంబంధించినది కాని ఖచ్చితంగా కాలపరిమితి అంటూ ఉండబోదని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకై అనుమతిని గోరుతూ ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు లేఖ వ్రాశారా అని ప్రశ్నింపగా లేదన్నారు.

ఆంధ్రలో కాంగ్రెస్ విభేదాలు పరిష్కరింపబడినందుకు శ్రీసంజీవరెడ్డి హర్షాన్ని వెలిబుచ్చారు.

శ్రీసంజీవరెడ్డి రేపు మద్రాస్‌కు వెళ్ళి అక్కడినుండి తిరుపతికి పోతారు. తిరుపతినుండి తమ స్వస్థలానికివెళ్ళి ఢిల్లికి 15 వ తేదీన బయలుదేరగలరు.

1951 ఒప్పందం తిరుగతోడ వీలులేదు

శాసనమండలిలో తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ పి. డబ్ల్యు.డి. మంత్రి ప్రకటన

హైద్రాబాద్, డిసెం 7

1951 ఒప్పందాన్ని తిరుగతోడటానికి వీలులేదని రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ మంత్రి, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడు రాష్ట్ర శాసనమండలిలో కృష్ణా గోదావరీ నదీజలాల వివాదంపై ప్రకటించారు.

పొరుగు రాష్ట్రాలయిన మైసూర్, మహారాష్ట్రలు ఈనదీజలాల పంపకం సమస్యను తిరుగదోడటానికి చేస్తున్న ప్రయత్నంపై ఆందోళనను వ్యక్తం చేస్తున్న తీర్మానాన్ని వీరు శాసన మండలిలో ప్రతిపాదించారు. దీనిని ఏమాత్రం మార్చువేసినాఆంధ్రప్రదేశ్ పరిజల న్యాయమైన ప్రయోజనాలు దెబ్బతినగలవన్నారుఇట్టితీర్మానాన్నే రాష్ట్రశాసనసభ ఆమోదించిన విషయం పత్రికా పాఠకులు ఎరుగుదురు. ఈతీర్మానం రాష్ట్రప్రభుత్వ వైఖరిని సమర్థిస్తూ రాష్ట్రాల పునర్నిర్మాణం దృష్ట్యా ఏవో స్వల్పమైన సర్దుబాట్లు మినహా 1951 ఒప్పందాన్ని మార వీలులేదని తెలుపుతున్నది.

యు.పి. కొత్తమంత్రి వర్గం ప్రమాణ స్వీకారం

ముఖ్యమంత్రిగాక ముగ్గురు మంత్రులు, ఐదుగురు స్టేట్ మంత్రులు, నల్గురు ఉప మంత్రులు

లక్నో, డిసెం 7

శ్రీచంద్రభానుగుప్త నాయకత్వంలో ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు మంత్రివర్గం నేటి ఉదయం రాజభవనంలో ప్రమాణ స్వీకారం చేసింది.

రాష్ట్ర గవర్నర్ డా॥ బూర్గుల రామకృష్ణారావు 31 నిమిషాలపాటు జరిగిన కార్యక్రమంలో పదవీప్రమాణ స్వీకారం చేయించారు. హైకోర్టు జడ్జిలు, శాసనసభ స్పీకర్ శ్రీ ఎ. జి. ఖేర్, ప్రభుత్వ కార్యదర్శులు, చాలమంది శాసనసభ్యులు హాజరైనారు.

నేడు ముఖ్యమంత్రి గాక ముగ్గురు, మంత్రులు, ఐదుగురు స్టేట్ మంత్రులు నలుగురు ఉప మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు.

మంత్రి జిగా నియమించబడిన శ్రీమతి సుచేతా కృపలానీ, ఎం. పి. ఒకటి రెండు రోజులలో ప్రమాణ స్వీకారం చేస్తారని భావించబడుతున్నది.

మంత్రుల పేర్లు: ముఖ్య మంత్రి శ్రీ సి.బి. గుప్త, హుకుంసింగ్, చరణ్ సింగ్, ఆచార్య జుగుల్ కిషోర్, స్టేట్ మంత్రులు: మంగ్లాప్రసాద్, ముజఫర్ హసన్, రామమూర్తి, డా॥ సీతారామ్, కైలాస్ ప్రకాశ్. ఉప మంత్రులు: డా॥ జవహర్లాల్ రోహటగి, రాఫ్ జాఫ్రి, శాంతిప్రపన్నకర్మ, శ్రీమతి ప్రకాశ్ వతిసుడ్.

కాంగోలో అంతర్యుద్ధ పరిస్థితులు

లుముంబా విడుదలకు ప్రయత్నం?

లియోపాల్డువిల్లి, డిసెం 7

కాంగోలో అంతర్యుద్ధ పరిస్థితులు నానాటికీ విజృంభిస్తున్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయంవెల్లడిస్తున్నారు.

కాంగో సైనికాధిపతి కల్నల్ మొబుటు తన అధీనంలోఉన్న సేనల్ని లుముంబా అనుకూల వర్గాలున్న ప్రదేశాలకు పంపుతున్నాడు. అలా ఈక్వెడార్ రాష్ట్రానికి కూడా మొబుటు దళాలు పయనించాయి. కాంగో ఉత్తరాది రాష్ట్రాలలోకూడా ఇలాగే మొబుటు సేనలు లుముంబా అనుయాయి వర్గాలూ తలపడుతున్నాయనీ సమితి అధికారులు తెలుపుతున్నారు.

కటియంబేల్ రాష్ట్రం తన సరిహద్దుల్ని మూసివేసింది. స్టేన్‌లీవిల్లి నుండి అనుమతి లభిస్తేనే ఎవరయినా యీ రాష్ట్రంవిడిచి వెళ్ళగలుగుతారు.

ప్రస్తుతం కాంగోలో పనిచేస్తున్న సమితి దళాలనుండి తమ సైన్యాన్ని ఉపసంహరించుకోడానికి ఐక్య అరబ్ రిపబ్లిక్ నిర్ణయించుకున్నది. కొద్దిరోజుల్లో ఈ నిర్ణయం సమితి కార్యదర్శి హామర్ షెల్డుకు తెలుపబడగలదు. సమితి సామ్రాజ్యవాద శక్తుల కంట్రోల్‌లోకి పోయినందున ఐక్య అరబ్ రిపబ్లిక్ ఈ విధంగా నిర్ణయాన్ని తీసుకున్నదని సూచింపబడుతున్నది.

బెల్జియం సమితి సహకార ప్రతిపాదన

కాంగోలో బెల్జియం సమితి సహకారాన్ని నెరపే ప్రతిపాదనపై సమితి కార్యదర్శి హామర్ షెల్డుతో చర్చించవలసినదిగా బెల్జియం ప్రభుత్వం తమ విదేశ వ్యవహారాల కార్యదర్శిని ఆదేశించినది ఇప్పుడు కాంగోలోగల బెల్జియం సమితి సాంకేతిక నిపుణుల మధ్య సమన్వయమును సాధించుటకు తాము ప్రయత్నం చేస్తున్నామని బెల్జియం ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

లుముంబా విడుదలకు ప్రయత్నం

సమితిలోని ఆఫ్రికా ఆసియా రాజ్యాల ప్రతినిధులు పదవీభ్రష్టం చేయబడిన లుముంబాను నిర్బంధం నుండి విడిపించడానికి ప్రయత్నం చేయ కాంగోకు వెళ్ళడానికి ఒక ప్లాను సిద్ధంచేశారు. కాంగో వ్యవహారాల సలహా సమితి నైజీరియా మలయా ఇథోపియా తదితర ఆఫ్రికా ఆసియా రాజ్యాల ప్రతినిధులు కాంగోకు వెళ్ళదలచిన ఈ వ్యవహారంలో వెళ్ళవచ్చునని గతరాత్రి అంగీకరించింది. ఈ ప్రతినిధివర్గం ఒకవేళ వెళ్లితే లుముంబాతో పాటు ఆతని రాష్ట్రములో నిర్బంధంలోగల పార్లమెంటు సభ్యుల విడుదలకు గూడ ప్రయత్నం చేయగలదని భావింపబడుతున్నది.

సమితి కాంగో సైన్యంనుండి ఘనాగూడా తన పటాలాన్ని ఉపసంహరించుకొనే సూచనలు కాన్పిస్తున్నాయి. ఘనాగూడా లుముంబాను విడుదలచేయించడానికి ప్రయత్నించగలదు.

కసాయిబు ఇంటి సోదా

కాంగో నాయకుల రక్షణభారాన్ని సమితిదళాలు వదలివేసిన తర్వాత కల్నల్ మొబుటు సైనికులు కసాయిబూ భవనంపై దాడిచేసి ఏమైనా ఆయుధాలు ఉన్నాయేమోనని వెదికారు. వీరికి కొన్ని ఆయుధాలు దొరికినవని తెలుస్తున్నది. నిన్నటి కసాయిబు లియోపాల్డువిల్లికి తిరిగి రావలసిఉండెను నేటిమధ్యాహ్నం వరకురాలేదు. మొబుటు కసాయిబూ వర్గాలమధ్య బహిరంగఘర్షణ ప్రారంభం కాగలదని వదంతులు వ్యాపిస్తున్నాయి.

విశ్వ విద్యాలయాల బోధనా భాష

ప్రాంతీయభాషే ఉండాలని నిర్ణయించబడినటు లోకసభలో డా॥ శ్రీ మాలి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

చివరకు ప్రాంతీయ భాషలే

విశ్వవిద్యాలయాలలో బోధనా భాషలుగా ఉండాలనే విషయమై భారతప్రభుత్వానికి, విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమీషన్‌కూమధ్య సంఘర్షణ ఏదీలేదని విద్యామంత్రి డా॥ కె.ఎల్. శ్రీ మాలి నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమీషన్, కేంద్రప్రభుత్వం కూడ చివరకు హిందీ, ప్రాంతీయ భాషలు బోధనా భాషలు కావాలని అంగీకరించినవన్నారు.

విశ్వవిద్యాలయగ్రాంట్సుకమీషన్ యీ విషయమై వర్కింగు గ్రూప్‌ను నియమించడం యొక్క ముంచెడ్డల నిర్ణయానికి సభకు అవకాశమిస్తానని స్పీకర్ అన్నారు.

భారత దేశంలో ఈపదు వరిపంట పుష్కలమట!

లండన్, డిసెం 7

జపాన్, భారత దేశాలలో ఈపదు వరి పుష్కలముగా పండుతుందనీ కామన్వెల్తు ఆర్థిక సంఘం నివేదికలో ఉన్నది. ఆసియా, ఐరోపాలలో ఋతుమాన పరిస్థితులు 1960-61 ప్రారంభంలో కొంచెం అనుకూలముగా ఉన్నా పంటమాత్రం పుష్కలముగా ఉంచేట్టున్నది. భారత దేశములో ఇదివరకెన్నడూ ఎరుగనంతటి పంట పండుతుందట.

కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ జనవరి 29న హైద్రాబాదులో నాల్గవ అఖిలభారత కుటుంబ నియంత్రణ మహాసభకు అధ్యక్షత వహిస్తారని శ్రీమతి ప్రేమలతా గుప్త ప్రకటించారు.

భద్రతామండలి సమావేశం

న్యూయార్క్, డిసెంబర్ 7

భద్రతామండలి సోవియట్ రష్యా కోర్కెపై కాంగో పరిస్థితిని చర్చించుటకు భారత కాలమానం ప్రకారం ఈరాత్రి 9-31 నిముషాలకు సమావేశమైనది. ఈసమావేశానికి వలేరియన్ జోరిన్ (రష్యా) అధ్యక్షత వహించడానికి యు. ఎన్. ప్రతినిధి వడ్సవర్తు ఆక్షేపణ తెలిపారు.

రైళ్ళలో దోపిడి దొంగల అరెస్టు

ఖమ్మం, డిసెం 7

మద్రాసు-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్, ఇతర గూడ్సు వేగన్ల నుండి వస్తువుల దొంగతనానికి బాధ్యులయిన ఒకజట్టు టికెట్ ఎగ్జామినర్ శ్రీ వి. వేర్రాజు మెలకువ వలన అరెస్టు చేయబడింది.

ఈ జట్టులోని నలుగురు సభ్యులు భాజీపేట-బల్లార్షా జంక్షన్ల మధ్య 336 అప్ బండిలో మొదటి తరగతిలో టికెట్లులేకుండా ప్రయాణం చేస్తున్నప్పుడు అనుమానంపై పోలీసులువారిని శోధించగా కటర్, స్క్రూడ్రైవర్ మున్నగు పరికరాలు దొరికినవి వారు అరెస్టయిన రోజుననే కొన్ని బెల్టుల్ని జనతా ఎక్స్‌ప్రెస్ నుండి దొంగిలించినట్లు పోలీసుల దర్యాప్తువలన తేలింది.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, డిశంబరు 7

ప్రారంభం	32 50
ముగింపు	32 57

బిల్లునుకొత్తగా తేవాలని స్పీకర్ రూలింగ్

ప్రైవేట్ అడవుల నిరోధంబిల్లుపై పాయింటాఫ్ ఆర్డర్

హైద్రాబాద్, డిసెం 7

ఒక చట్టానికి బదులు సవరణతోగాని, సవరణ లేకుండాగాని ఒక ఆర్డినెన్సు జారీచేయబడినప్పుడుఆచట్టాన్ని సవరించడానికి ఉద్దేశించిన బిల్లుకు సంబంధించిన అన్ని కార్యక్రమాలూ రద్దయినవని స్పీకర్ డా॥అయ్యదేవర కాళేశ్వరరావు నేడు రాష్ట్ర శాసనసభలో రూలింగ్ యిచ్చారు.

ఆర్డినెన్సును జారీ చేయడానికంటె ముందు బిల్లు ప్రచురించబడినందున దానిస్థానేఆర్డినెన్సునుజారీచేయరాదు. అందువలన ఆర్డినెన్సు స్థానే నియమబద్ధముగా ఒక కొత్త బిల్లును తేవాలని స్పీకర్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అడవుల నిరోధ చట్ట సవరణ బిల్లును ప్రచురించిన తర్వాత ఒక ఆర్డినెన్సు జారీఅయినది గనుక ఆబిల్లును యిప్పుడు చేపట్టరాదని ప్రతిపక్షనాయకుడు శ్రీ సుందరయ్యతెచ్చిన పాయింటాఫ్ ఆర్డర్ పై స్పీకర్ యీ రూలింగ్ యిస్తూ శ్రీ సుందరయ్య చెప్పినది సరియైనదేనని అందువలన కొత్త బిల్లు అవసరమని అన్నారు.

నవంబర్ 28 న గవర్నర్ జారీచేసిన ఆర్డినెన్సు చెల్లనేరదని శ్రీ సుందరయ్య తెచ్చిన మరో పాయింటాఫ్ ఆర్డర్‌ను స్పీకర్ నిరాకరించారు.

ఆఆర్డినెన్సు చెల్లుతుందనీ, డిసెంబర్ 5 నుండి ఆరు వారాలపాటు అదిఅమలులో ఉంటుందనీ అన్నారు.

ఆ ఆర్డినెన్సు జారీ చేయబడినప్పుడు శాసన సభ సమావేశంలో లేనందున అది చెల్లుతుందని స్పీకర్ అన్నారు.

నాణ్యతకు, నైపుణ్యతకు, మన్నికకు పి. ఎస్. జి. పంపులు చాల ప్రసిద్ధి చెందినవి.

అధికార విక్రేతలు:

కిసాన్ బిజిలీ ఘర్

రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు.

(రైలు బ్రిడ్జి ప్రక్కన)

psg PUMPS



కావలెను

ఇస్త్రీ చేయుటలో మంచి అనుభవముగల వ్యక్తులు కావలెను, మంచి వేతనము గలదు.

సంప్రదించండి:

ఫ్యాషన్స్

ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

A. A. ముషీరాబాద్.

A. A.

It's EASIER and BETTER TO HAVE IT DRY-CLEANED SEND IT TO FASHIONS

తెలంగాణలో ఫారెస్టు కంట్రాక్టర్ల బాయికాట్

హైదరాబాద్, డిసెం 7

వివిధ ఫారెస్టు డివిజన్‌లలో నిర్వహింపబడే వేలంపాటలనుబాయ్‌కాట్ చేస్తూ తెలంగాణా ఫారెస్టు కంట్రాక్టర్‌లు నిర్ణయించారు.

డిపార్టుమెంటుకుగానుసాల్వెన్సీసర్టిఫికెట్లు నమోదు చేయాలన్న నిబంధనకు వ్యతిరేకంగా ఈ బాయికాట్ జరుగుచున్నది. ఆంధ్ర ప్రాంతములోగాని పొరుగు రాష్ట్రాలలోగాని సాల్వెన్సీ సర్టిఫికెట్ల విషయం అమలులో లేదు. తెలంగాణలో కూడా 1956 నుండి ఈ నియమం అమలుపరచకుండానే జరుగుతున్నది. కాని ఈ యేడు దానిని అమలుపరచ దలిచినందున ఫారెస్టు కంట్రాక్టర్‌లు ప్రాతికూల్యం తెలిపారు.

కరీంనగర్, వరంగల్, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం నిజామాబాద్, పాల్వంచ డివిజన్‌లలో జరిగిన వేలంపాటలకు ఎవరూ హాజరుకాలేదు

పాలకొండ, పనసనంది స్కీములు

ముఖ్యమంత్రివద్దకు శ్రీకాకుళం తాలూకా కాంగ్రెసు రాయబారం

హైదరాబాద్, డిసెం 7

శ్రీకాకుళం జిల్లాలో పాలకొండ వాటర్ వర్క్సు పథకం, పనసనంది ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించవలసిన అవశ్యకతను గురించి శ్రీకాకుళం తాలూకా కాంగ్రెసు కమిటీ కార్యవర్గసభ్యులు ఇరువురు శ్రీ పి. ఎన్. అప్పారావు (ఎం.ఎల్.సి.) కలిసి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వద్దకు రాయబారం వెళ్ళారు.

పాలకొండ వాటర్‌వర్క్సు పథకానికి 3 లక్షలు ఖర్చవుతుంది. పనసనంది ఇరిగేషన్ ప్రాజెక్టుకై 80లక్షలు ఖర్చవుతుంది, దీనివలన లక్ష ఎకరాల భూమి సాగవుతుంది.

ఈ పథకాలు చేపట్టడానికి ముఖ్యమంత్రి అంగీకరించినట్లు తెలుస్తున్నది.

నీ వయస్సు

37 సంవత్సరములకు వచ్చినదా?

మీరు యెప్పటివలె దగ్గరినుండి చిన్న అక్షరములను చదువగలారా, మీరు రాత్రిళ్ళు చదువు సందర్భమున రెండు మూడు సెకండ్ల కొరకు పంక్తులు అగుపడకుండ కాగలవా లేక పఠించునపుడు తల నొప్పి లేక తల భారము అనిపించునా? పనిచేయుటలో శ్రమ అనిపించునా? సూదిలో దారము ఎక్కించ జాలుదురా? విద్యార్థులు ఇతర ధాన్యములలోని రాళ్ళను ఏరుటలో కష్టమనిపించునా?

ఒకవేళ ఇట్లయిన ఇదే తగు సమయము. మీరు మీ కండ్లపరీక్ష చేయించుకొని మీ కనువరు కంటిజోడు చేయించుకొనుడు. మీ కంటి అద్దములు ఎన్నికచేయుటలో అనుభవముగల కంటిపరీక్ష నిపుణుడు కావలెను. శావున నేడే రాష్ట్రపు ప్రఖ్యాత నేత్ర పరీక్ష కుశలుడు.

డా॥ లుఖ్మాన్ గారితో

ఈ క్రిందిఅడ్రసుపై సంప్రదించండి: (మేనేజర్ బోరూం & కార్టానా)

జనతా ఆప్టీషియన్

నిజాంపాహిరోడ్, హైదరాబాద్. ఫోన్. నెం. 5141.

స్త్రీలకు పర్దాఏర్పాటు కలదు. కంటిజోడు కొనుటకు వచ్చు వారిచే ఫీజు తీసుకొన బడదు.

అమ్మకం ప్రకటన

రాజూరా సబ్‌డివిజన్ అడవులలోని దిగువ పేర్కొనబడిన కలప వస్తువుల అమ్మకం పశ్చిమ చాందా డివిజనల్ ఆఫీసులో 4-1-1961 న సౌత్‌చాందా డివిజన్ అమ్మకము పూర్తయిన వెంటనే జరుపబడునని ఇందుమూలమున ప్రజలకు తెలియజేయనైనది.

1. తెండు ఆకు కౌలు.
2. చెట్లు వేయుటకు గల భూమి.
3. డిపోలాట్లు.

కొనదలచినవారు అమ్మకపు జాహిర్‌నామా మరియు ఇతర వివరములకు మహారాష్ట్ర స్టేటులోని సబ్‌డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, రాజూరా సబ్‌డివిజన్, రాజూరా (మాణిక్‌ఘర్)తో సంప్రదించండి.

సబ్‌డివిజనల్ ఫారెస్టుఆఫీసర్ రాజూరా సబ్ డివిజన్.

శార్వరి సం॥ మార్గశిర బ॥ పంచమి రా 9-35 పుష్యమి ఉ 8-9 రా వ 10-35 మొ॥ 12-28 వరకు (శాలివాహన శకము: 17-9-1882) 1960 డిసెంబరు 8 గురువారము

"అనవుడు నన్నేల తలఁప
వినుము భవత్త్రాణరక్ష
సెస జేసితి నే ననఘా
నీవును నమ్మెయి నను
నాపదఁ బాప వలదె
నమ్మి రయమునన్."

- భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం 35280

1960 డిసెంబర్ 8

గురువారము

ఆంధ్రప్రదేశ్-మూడవ ప్రణాళిక

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో ప్లానింగ్ మంత్రిగారు తృతీయ ప్రణాళిక ముసాయిదాను పరిశీలించవలెనను తీర్మానమును ప్రతిపాదించినారు. ఈ తీర్మానమును ప్రతిపాదించుచు ప్లానింగ్ మంత్రిగారుగావించిన ప్రసంగము యొక్క పాఠము నిన్నటి మా పత్రికలో ప్రకటితమైనది. ఈ ప్రసంగములో వారు మూడవ ప్రణాళిక అంచనాలను వివరించినారు. ఈ అంచనాల ప్రకారము రాష్ట్రము యొక్క మూడవ ప్రణాళిక పరిమితి మూడునూర్ల అయిదు కోట్ల రూపాయలుగా ప్లానింగ్ కమిషన్ అంగీకరించినదని తెలియుచున్నది. మొట్టమొదలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యీ పరిమితిని నాలుగు నూర్ల యెనుబదిరెండు కోట్ల రూపాయలుగా ప్రతిపాదించియుండెను. ఈపరిమితిని ప్లానింగ్ కమిషన్ తగ్గించుట వలన ప్రభుత్వముఉద్దేశించిన ప్రణాళికలన్నింటిని సాధించు అవకాశము లభించలేదు. ఈ మూడు నూర్ల అయిదు కోట్ల రూపాయలలో కేంద్రమునుండి రెండునూర్లకోట్ల రూపాయల వరకు సహకారము లభించగలదు. రాష్ట్రప్రభుత్వము తొంబదికోట్ల రూపాయల వరకు తృతీయ ప్రణాళిక కొరకు కేటాయించుటకు అవకాశము కలదు. ఇక మిగిలిన పదునైదుకోట్ల రూపాయలకొరకు క్రొత్తపన్నుల విధింపు మరియు ఋణసేకరణ ముఖ్య సాధనాలు కాగలవు.

ఈ మూడవ ప్రణాళిక కేటాయింపులు పరిశీలించి నప్పుడు వ్యవసాయానికిని, నీటి పారుదల ప్రాజక్టులకును మొత్తము నూటనలుబది తొమ్మిదికోట్ల రూపాయలు అనగా ప్రణాళిక కొరకు నిర్ణయించిన మొత్తములో సుమారు యేబదివంతుల వరకు కేటాయించబడినది; విద్యుచ్ఛక్తి ప్రణాళికలకు అరువదియైదుకోట్లు కేటాయించబడినవి. తత్ఫలితముగా సాంఘిక సేవాకార్యక్రమాల కేటాయింపు తగ్గినది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రాష్ట్రము. అందుచేత వ్యవసాయానికి నీటి పారుదల ప్రాజక్టులకు హెచ్చు కేటాయింపు జరుగుట సముచితముగా నున్నది. ఇందులో నాగార్జునసాగర్ ప్రాజక్టు ఒక్కదానికిమాత్రమే మొత్తమును అనగా నలుబదియైదు కోట్లరూపాయల వరకు ఖర్చు జరుగగలదు. నాగార్జునసాగరు ప్రాజక్టును కేంద్ర ప్రభుత్వము తీసికొని, దానిని కేంద్ర ప్రాజక్టు నిర్మించవలెనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సూచించియుండెను. కాని, యీసూచనను కేంద్ర ప్రభుత్వము ఆమోదించలేదు. ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా, గోదావరి నదీజలాలను పూర్తిగా వ్యవసాయ అవసరాలకొరకు ఉపయోగించుకొనవలసి యుండెను. పోచంపాడుప్రాజక్టు నిర్మాణము సత్వరముగా ప్రారంభము కావలసి యుండును. తెలంగాణము వెనుకబడిన ప్రాంతము. ప్లానింగ్ మంత్రిగారు తమ ప్రసంగములో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని గూర్చి తృతీయ ప్రణాళికలో ప్రత్యేక శ్రద్ధతీసికొనుట జరుగగలదని చెప్పినమాటలు గమనించదగియున్నవి. కృష్ణా, గోదావరి నదీజలాల పంపకములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, పట్టికు వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు గావించుచున్న కృషి మిక్కిలి ప్రశంసనీయము.

వ్యవసాయరంగములో అభివృద్ధితోపాటు పారిశ్రామిక రంగములోగూడ తగు అభివృద్ధి జరుగవలసియుండును. ప్లానింగ్ మంత్రిగారు గావించిన ప్రసంగముప్రకారము క్రొత్తగూడెంలో యెరువుల ఫ్యాక్టరీ కొరకు పన్నెండు కోట్ల రూపాయలను కేటాయించుటకు కేంద్రము ఆలోచించుచున్నదని తెలియుచున్నది. తృతీయ ప్రణాళికకు కేంద్రము యిచ్చుటకు నిశ్చయించిన రెండు నూర్ల కోట్లలో యీ పన్నెండు కోట్లు చేరలేదు. అనగా యీ మొత్తము అదనముగాయిచ్చుట జరుగగలదన్నమాట. ఈ యెరువుల ఫ్యాక్టరీ స్థాపనకు సత్వర చర్యలుతీసికొనుటకు ప్రభుత్వము గట్టి కృషి చేయగలదని ఆశించుచున్నాము. ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన ప్రకృతి సంపదకలదు. గ్రామగ్రామానికి విద్యుచ్ఛక్తిని సరఫరాచేయు అవకాశాలుకలవు. ఇనుము, ఉక్కు మరియు వీనికి సంబంధించిన యంత్ర పరికరాలను ఉత్పత్తి చేయు సదుపాయాలు ఆంధ్రప్రదేశ్‌లో అపారముగా కలవు. మూడవ ప్రణాళికలో పారిశ్రామికాభివృద్ధిని గూర్చి ప్రత్యేక శ్రద్ధ తీసికొనవలసిన అవశ్యకతకలదు. ప్రస్తుతము పరిశ్రమలకు కేటాయించబడిన మొత్తము, యింతకన్న యెక్కువగా నుండవలసియుండెను. కాని ప్లానింగ్ కమిషన్ నిర్ణయించిన పరిమితిలో యీపనిసాధ్యముకాలేదని తోచుచున్నది. పారిశ్రామికాభివృద్ధి కొరకు ఒక ప్రత్యేక కార్పొరేషన్‌ను నెలకొల్పుట జరుగగలదని యీ సందర్భమున ప్రకటించబడినది. అంతేకాదు అన్ని జిల్లాలలోను పారిశ్రామిక ఎస్టేట్లతోపాటు పారిశ్రామిక ఆర్థిక ప్రాంతాలు నెలకొల్పుట జరుగగలదని మంత్రిగారు ప్రకటించియున్నారు. కేంద్రము పరిశ్రమలను కేటాయించునప్పుడు, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యము చూపవలెనని కేంద్ర ప్రభుత్వమును రాష్ట్ర ప్రభుత్వము కోరినట్లుగూడ తెలియుచున్నది. ఈ కోరిక సఫలమగుటకు కావలసిన కృషి జరుగగలదని ఆశించుచున్నాము.

ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణము చాల వెనుకబడిన ప్రాంతము. రెండునూర్ల సంవత్సరాల మధ్యయుగపు నిరంకుశ పరిపాలనక్రింద, పన్నులభారముచేత, అభివృద్ధి సదుపాయాల లోపముచేత యీ ప్రాంతము కృశించినది. ఈ ప్రాంతానికి కావలసిన అవసరాలలో పోచంపాడు ప్రాజక్టుతోపాటు, వ్యవసాయ వృత్తికి సదుపాయాలయేర్పాటు పరిశ్రమల అభివృద్ధి, ఆరోగ్య విద్యా పథకాల అమలు మొదలైనవి పేర్కొనదగినవి. తృతీయ ప్రణాళికలో యీ ప్రాంతము యొక్క అభివృద్ధి విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకొనుట జరుగగలదని మేము ఆశించుచున్నాము.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

కమిటీల కోఆప్టెడ్ సభ్యుల అధికారాలు

అధికం చేయడానికి పరిస్థితినిబట్టి నిర్ణయాలు గైకొనబడుతాయని వివరణ

హైదరాబాద్, డిసెం 7

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తరఫున విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు నేడు రాష్ట్రశాసనసభలో శ్రీ సూర్యనారాయణ ప్రశ్నకు జవాబిస్తూ ప్రభుత్వము నియమించిన ఏకమిటీకి చెందిన కోఆప్టెడ్ సభ్యుడైనా ఏ సమస్యపైనా పరిశీలన జరిపి సిఫార్సులు చేయడానికి అనుమతించే నియమాలు లేవని అన్నారు. ఆ సభ్యుడు మిగిలిన కమిటీ సభ్యులతోపాటు వివిధ ప్రాంతాలలో పర్యటించడానికి వీలులేదు.

కోఆప్టు అయిన సభ్యులుకూడ పర్యటన చేయడానికి వీలుగా కమిటీకి ఉత్తర్వులు జారీ చేస్తారా? అని ప్రశ్నించగా పరిస్థితినిబట్టి అట్టి నిర్ణయాలు గైకొనబడుతాయన్నారు.

వ్యవసాయవిద్యపై సమష్టి ఇండో-అమెరికా జట్టు నివేదిక ఇంకా ప్రభుత్వానికి చేరలేదని శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు.

కొత్త రైలుమార్గం

మంత్రి శ్రీ ఎం. సత్యనారాయణ రాజు ప్రశ్నకు జవాబిస్తూ కొత్త వలసను బైలడిల్లతో కలుపుతూ కొత్త రైలుమార్గము వేయాలని రైల్వే బోర్డు ప్రతిపాదిస్తున్నదని అన్నారు.

కొత్తగూడెమునుండి భద్రాచలం మీదుగా విశాఖపట్నానికి రైల్వేలైను వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సిఫార్సు చేసిందని ఆయన న్నారు. అయితే ఈవిషయమై దర్యాప్తుకూడా జరగలేదు.

పంచాయతీ సభ్యులకు శిక్షణ

1961 ఆగస్టు మాసాంతమువరకూ సుమారు 8443 మంది పంచాయతీ సభ్యులకు శిక్షణ యివ్వబడిందని ప్లానింగు మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఒకప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు. జిల్లాకులలో అనువైనచోట్ల ఆయాజిల్లా జట్టులు నిర్వహించిన శిబిరాలలో ఈ శిక్షణ గరపబడింది. ఆగస్టు మాసాంతములోగా 202 శిబిరాలు నిర్వహించబడినవి.

100 రూపాయల నోట్లు

ఆర్థికమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి శ్రీమహ్మద్ తహసీల్ ప్రశ్నకు జవాబిస్తూ దొంగ 100 రూపాయల నోట్లు రాష్ట్రములో చెలామణిలో లేకుండా ప్రభుత్వము ఏమిచేసినా ఆ విషయమై కేంద్రప్రభుత్వ రహస్య ఉత్తర్వులపై ఆధారపడి ఉంటుందన్నారు. 1958, 1959 లలో దొంగ నోట్లను సర్క్యులేట్ చేసినందుకు 9 మంది ప్రాసిక్యూట్ చేయబడినారు.

బొంబాయినుండి అవుదూడలు

పశుసంవర్ధకశాఖామంత్రి శ్రీమల్లి పూడి పల్లంరాజు శ్రీ నరసింహమూర్తి ప్రశ్నకు జవాబుచెబుతూ బొంబాయి పరిపాలకాలనీనుండి 158అవుదూడలు ఉచితంగా రాష్ట్రపశుసంవర్ధకశాఖకు అభించినవన్నారు. వీటిని రాష్ట్రంలో పశుపోషకులకు ఉచితముగా యిచ్చే ప్రశ్నను రాష్ట్రప్రభుత్వము పరిశీలిస్తున్నదన్నారు.

టి. బి. ఆసుపత్రులు

ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు శ్రీ పోతుల గున్నయ్య ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్రములోని ప్రస్తుత క్షయ ఆసుపత్రుల్ని అభివృద్ధి పరచాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదన్నారు. ఎర్రగడ్డ క్షయ ఆసుపత్రికి, వికారాబాదు క్షయ శానిటోరియంకు, నెల్లూరు టి. బి. ఆసుపత్రికి, మంగళగిరి క్షయఆసుపత్రికి భవనాలు నిర్మించబడుతాయి.

ఉక్కు రోలింగ్‌మిల్లు

విద్యామంత్రి ఒక ప్రశ్నకు జవాబిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కురోలింగ్ మిల్లును నెలకొల్పాలనే ప్రతిపాదన పరిశీలనలో ఉందన్నారు.

సంఘ సంక్షేమ మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం శ్రీపోతులగున్నయ్య ప్రశ్నకు జవాబిస్తూ హరిజనులకు రాష్ట్రములో ఇండ్ల నిర్మాణానికై 1960-61 ఆర్థికసంవత్సర కాలములో రు. 5,95,500 కేటాయించబడిందన్నారు. కేంద్ర ప్రభుత్వము రు 13 12,500 ఆర్థిక సహాయము చేస్తుంది

కొత్త గూడెం ఉక్కుఫ్యాక్టరీ

విద్యామంత్రి శ్రీ రాజగోపాల నాయుడు ప్రశ్నకు జవాబిస్తూ ఖమ్మంజిల్లా కొత్తగూడెంలో ఫ్యాక్టరీని నెలకొల్పాలనే ప్రతిపాదననుయింకా భారతప్రభుత్వము పరిశీలిస్తుందన్నారు.

ట్రాక్టర్ల కొనుగోలు

వ్యవసాయమంత్రి శ్రీ రాజగోపాల నాయుడు ప్రశ్నకు జవాబిస్తూ 1959 60 సంవత్సరకాలంలో రాష్ట్రములో 10 ట్రాక్టర్లు కొనబడి పంపిణీ చేయబడినవన్నారు. కేటాయించబడిన మొత్తము రు. 8 లక్షలు. ఖర్చు చేయబడినది రు. 1,50,620.

పత్రికల కిచ్చేముందు సభ ముందుంచాలి

ప్రభుత్వం విడుదలచేసే పత్రాలపై స్పీకరు రూలింగు

హైదరాబాద్, డిసెం 7

సభ సమావేశంలో ఉన్నప్పుడు ప్రభుత్వం ప్రచురణకు పత్రికలకిచ్చే ముందు అన్ని పత్రాలనూ సభలో ఉంచాలని స్పీకరు డా॥ కాళేశ్వరరావు నేడు శాసనసభలో అన్నారు.

పరిపాలనా సంస్కరణల కమిటీ నివేదికను సభ బల్లపై ఉంచే ముందు పత్రికల కివ్వడంపై ప్రభుత్వ చర్యకు ప్రతిపక్షనాయకుడు శ్రీ సుందరయ్య అభ్యంతరం చెప్పడంపై స్పీకరు ఆ రూలింగు యిచ్చారు.

అంతకుముందు విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు ముఖ్యమంత్రి తరఫున శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు జవాబిస్తూ పరిపాలనా సంస్కరణ సంఘం తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించినదనీ, అది వార్తాపత్రికలలో వచ్చినదనీ అన్నారు. కమిటీ సిఫార్సులు పత్రికలలో పడినందున నివేదికప్రతి సభ బల్లపై పెట్టబడలేదన్నారు.

శ్రీ సుందరయ్య అభ్యంతరంపై స్పీకరు ప్రభుత్వం అవలంబించిన పద్ధతి సరిఅయినది కాదన్నారు. పత్రికల కిచ్చేముందు అన్ని పత్రాలనూ ప్రభుత్వం సభముందుంచాలన్నారు.

చంద్ర-అంగారక గ్రహాలపై జీవరాశి

మాస్కో, డిసెంబరు 7

మానవ ప్రయోజనాలకై వినియోగపడే సూక్ష్మ క్రిములకై అన్వేషణ భూమి మీదనే కాక, ఇతర గ్రహాలలో కూడా జరగబోతూందని సోవియట్ సూక్ష్మ క్రిమి శాస్త్రజ్ఞుడు ఎ. ఇమ్ పెనెసోస్కీ, ప్రవ్‌దా పత్రికలో వ్రాశారు. అంతరిక్షంలోనూ యితర గ్రహాలలోనూ, ముఖ్యంగా చంద్ర, అంగారక గ్రహాలలో సూక్ష్మ క్రిములున్నవీ లేనివీ యిప్పుడు నిర్ధారణ కావాలి.

ఈనాడు మనము సూక్ష్మ క్రిములలోని అనేక ఉపయోగకరమయిన పదార్థాలను మందులూ, విటమిన్‌లు, నెత్తురుకు బదులుగా వుపయోగించే పదార్థాలు తయారు చేయడానికి, చీడలనూ కీటకాలనూ చంపడానికి వుపయోగిస్తున్నాము. పరిశుద్ధమైన రాగిని తయారు చేయడంలో లోహశాస్త్రజ్ఞులకూ, నూనె మొదలగు కొన్ని ఖనిజాల ఉనికిని కను గొనినడములో భూగర్భ శాస్త్రజ్ఞులకూ, భూమి సారాన్ని యెక్కువ చేయడములో వ్యవసాయ శాస్త్రజ్ఞులకూ సూక్ష్మ క్రిములు తోడ్పడుతున్నాయి.

సూక్ష్మక్రిములను ఎంపిక చేసి, వాటిని మిశ్రితం చేసి కొత్త సంకర జాతి సూక్ష్మక్రిములను సృష్టించడం వల్ల శాస్త్రజ్ఞులకు అపారమయిన అవకాశాలు ఏర్పడతాయని యీ శాస్త్రవేత్త తెలియజేస్తున్నారు.

చేతి పరిశ్రమల సప్తాహం

విజయవాడ, డిసెం 7

అఖిలభారత చేతిపరిశ్రమల షష్టమ సప్తాహం మొన్న మ్యూజియం ఆవరణలో పార్లమెంటుసభ్యురాలు డాక్టరు కె. అచ్చమాంబ అధ్యక్షతన ఇక్కడ ప్రారంభమైంది. జిల్లా కలెక్టరు శ్రీ బి.సి. గంగోపాధ్యాయ ప్రదర్శనలను ప్రారంభించారు. ఆంధ్ర లయోలా కళాశాల ప్రిన్సిపాలు ఫాదర్ గాన్సన్ కూడా ప్రసంగించారు.

విజయపురిలో సంస్కృత సమితి

విజయపురి, డిసెం 7

పవిత్ర కృష్ణానది తీరంలో చరిత్ర ప్రసిద్ధమై ఏనాడో చిరకీర్తి ప్రతిష్ఠలార్జించుకున్న విజయపురి, సర్వకళా విలసితమైనసంస్కృతసాహిత్య శాస్త్రాధ్యయనాలతో దేశాంతర వాసుల్ని గూడా ఆకర్షించింది. మళ్ళీ ఈ స్వతంత్రభారతంలో దాని పూర్వపు ఔన్నత్యాన్ని విశ్వానికి చూపించాల్సిన అవసరం భారతీయులమైన మన మీదఉంది కనుక నేడు ఈ చరిత్ర ప్రసిద్ధమైన ఈవిజయపురిలో "సంస్కృత సమితి"ని సాహితీప్రియులంతా చేరి నెలకొల్పటం సంస్కృతభాషపట్ల మనకున్న గౌరవాన్ని చాటి చెప్పటమే. అది మనవిధి అనుకోటం సత్యవిషయం కూడాను. అని విజయపురి హిల్ కాలనీ ఎలిమెంటరీస్కూలుభవనంలో జరిగిన "సంస్కృత సమితి" ప్రారంభోత్సవ సందర్భంలో సభ కధ్యక్షతవహించిన శ్రీకూచినభట్ల చంద్రశేఖరశర్మ అన్నారు.

సరళ సంస్కృత పరిషత్తుల ద్వారా భారతీయ విద్యాభవన్ సంస్కృతాన్ని సర్వసామాన్య భాషగా ఎలా రూపొందించేది వివరించి దాన్ని ప్రోత్సహించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. చిత్తూరు సంస్కృత ప్రచారిణీసభ సంస్కృత సేవ అపారంగా చేస్తూ పురోగమిస్తోంది. ఇప్పుడిప్పుడే ప్రజలు దాని అధ్యయనావసరాన్ని గుర్తిస్తున్నట్లు కనపడుతోంది. కానీ ముఖ్యంగా ఆంధ్రప్రభుత్వం ఆ భాషను సెకండరీ విద్యావిధానంలో సముచిత రీతిని ప్రవేశపెట్టక, తద్భాషా పండితుల్ని తగు స్థానంలో ఉంచకపోవటమూ చాలా విచారకర విషయం. అది విద్యామంత్రుల బాధ్యత. ప్రజలు తమ పిల్లల్ని సంస్కృతాధ్యయనం చేయించి భారతీయ ధర్మ ప్రతిష్ఠను, స్వీయధర్మాన్ని అనూనభావంగా సంరక్షించుకుంటూ రావాలి. సంస్కృతం భారతీయులమైన మన తరతరాల వారసత్వపు సొత్తు అని ప్రబోధించారు. తరువాత కొందరు సభ్యులు ప్రసంగించారు. సభ్యులు ఈ క్రింది వారిని కార్యనిర్వాహక వర్గంగా ఎన్నుకున్నారు:

అధ్యక్షులు:- పండిత కూచిభట్ల చంద్రశేఖరశర్మ, కార్యదర్శి:- రాచకొండ సూర్యనారాయణశాస్త్రి, సహాయ కార్యదర్శి:- శ్రీ విష్ణుభట్ల లక్ష్మీనారాయణ, కోశాధికారి:- శ్రీ వడ్డాది శ్రీహరిరావు. కార్యవర్గ సభ్యులు; టి.వి.ఎల్. నరసింహశాస్త్రి బి.కాం. ఎమ్.బి. సుబ్రహ్మణ్యం బి.ఎ. పి. కృష్ణమూర్తి బి,ఎ బి,ఇడి., ఎన్. ఆళహనింగరాచార్యులు బి. ఎ., సంపత్కుమార్ అయ్యంగార్ బి కాం: చతుర్వేదులకోటేశ్వరరావు, వి.కృష్ణమోహన్, ఆర్. శేషగిరిరావు, నరసారెడ్డి, కె. నరసింహయ్య, పలివేరు సత్యనారాయణ, సుందరరామ శర్మ, నాగేంద్రాచారి మున్నగువారు.

ఏడాదిలో28 దేశాలకు మోటారులో ప్రయాణం

లండన్, డిసెం 7

బ్రిటిష్ పారాట్రూపు దళానికి చెందిన ఏడుగురు రెండు మోటారు కార్లలో లండన్‌నుంచి ఆస్ట్రేలియాకు వెళ్ళివచ్చారు. ఈ పర్యటనకు సంవత్సరం పట్టింది. ఆస్ట్రేలియాలో ఇనుపగనులలో మూడునెలలు పనిచేసి తిరుగు ప్రయాణం ఖర్చుకు పౌ 250 సంపాదించుకున్నారు. పాకిస్తాన్, సయామ్, ఏడెన్, టాంగనికా, ఉగాండా, లిబియా, ఇటలీ భారతదేశం వంటి 28 దేశాలలో గుండా జరిగింది. ఈప్రయాణం నవంబరు 24 వ తేదీన లండన్‌లో వీరిని పారాచూట్ దళం కర్నల్ కమాండెంట్ సర్ రిచర్డుగేల్ అభినందించారు.

వెనుకబడిన తరగతులకు యిబ్బందులు

రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంఘ తీర్మానాలు

హైదరాబాద్, డిసెం 7

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘ కార్యవర్గం నవంబర్ 3వ శ్రీ గౌతు లచ్చన్న అధ్యక్షతలో ఖైరతాబాద్‌లోని సేవా సదన్‌లో సమావేశమై వెనుకబడిన తరగతుల విషయమై రాజ్యాంగ నియమాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ వైఖరి గురించి విస్తృతమైన శాలూకా వారీ ఉద్యమాన్ని నిర్వహించడానికై 31 ఉపసంఘాల్ని ఏర్పాటు చేసింది.

తాలూకా కమిటీలను నిర్వహించి సభ్యత్వ ఉద్యమాన్ని విస్తృతపరచాలని ఉపసంఘాలు కోరబడినవి.

1961 జనవరి 28 లోగా సభ్యుల్ని చేర్పిస్తారు. కొత్త కార్యవర్గం జూలై 31 లోగా ఎన్నుకోబడవచ్చు.

విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు, అనంతపురం, తిరుపతి, హైదరాబాద్, వరంగల్‌లలో విద్యార్థి మహాసభల్ని జరిపి విద్యా సౌకర్యాల్ని గురించి చర్చించాలని నిర్ణయించబడింది.

కార్యవర్గం యింకా అనేక యితర తీర్మానాల్ని ఆమోదించినది.

1959-60లో రాష్ట్రంలో 676400 టన్నుల ధాన్యం మిగులు

రాష్ట్రశాసనసభలో వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వెల్లడి

హైదరాబాద్, డిసెం 7

1959-60 లో 676400 టన్నుల మిగులుధాన్యం రాష్ట్రములో ఉన్నట్లు అంచనావేయబడిందని ఈవేళ రాష్ట్రశాసనసభలో వ్యవసాయమంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి తెలియ జేశారు

1959 నవంబర్, డిసెంబర్‌లలోను 1960 జనవరిలోను కేంద్ర ప్రభుత్వం పద్దుమీద 4200 టన్నుల బియ్యం పశ్చిమ బెంగాల్, బొంబాయి, మద్రాసు కేరళ రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ నుండి పంపబడినట్లు కూడా మరో ప్రశ్నకు ఆయన జవాబిస్తూ అన్నారు. యీ బియ్యానికి కేంద్రప్రభుత్వం గతజూన్‌లో నిర్ణయించిన గరిష్ఠధర ఇవ్వబడినట్లు కూడా ఆయన చెప్పారు.

అసెంబ్లీలోనే మరో ప్రశ్నకు జవాబిస్తూ వ్యవసాయ మంత్రి రాష్ట్రంలో బియ్యం, పప్పుధరల్ని స్థిరీకరించడమే కాక రైతులకు అవసరమైన ఇతర ధాన్యాల విషయంలో కూడా సౌకర్యాలు రక్షణలు ఉండాలని రాష్ట్రం కేంద్రానికి సూచించిందనీ, ప్లానింగు కమిషన్‌వారు యీసూచనలను గత ఏప్రిల్‌లో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో పరిశీలనకు ఉంచాల్సిందిగా కోరిందనీ కూడా తెలిపారు. దానిపై జాతీయాభివృద్ధి మండలివారు ధరల స్థిరీకరణ వ్యవహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక అందజేయడానికి ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ సిఫార్సులు, వాటికి కేంద్రం నిర్ణయాలు ఇంకా తెలియవలసిఉందని శ్రీరామచంద్రారెడ్డి వివరించారు.

దక్షిణ భారతానికి సూపర్ గ్రిడ్ నిర్మాణం

మూడో ప్రణాళికకు ఏర్పాటవుతుందని కేంద్ర మంత్రి వెల్లడి

లక్నో, డిసెం 7

"మూడవ ప్రణాళికా కాలంలో దక్షిణాపథంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి-పంపకమునకు ఒక సంస్థను ఏర్పాటు చేయాలనిఆలోచనలుసాగుతున్నయ్" అని లోకసభలో శ్రీ టి. కె. తంగమణికి సమాధానం చెబుతూ నీటిపారుదల, విద్యుత్ డిప్యూటీ మంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ. యిటువంటి సంస్థను ఏర్పాటుచేస్తే కలిగే ప్రయోజనాల్లో ముఖ్యమైనదేమంటే అన్ని విద్యుత్ కేంద్రాలను కలిపినా ఏఒకటి పనిచేయడం మానినా మిగతా వాటి పనికి అవరోధం కలగదని కూడా అన్నారు.

వాడకంచార్జీలకు యీ సంస్థను ఏర్పాటుచేసినందువల్ల విద్యుత్తుకని వెచ్చించేఖర్చులోపమైనా తగ్గుతుందాయని శ్రీ సి. ఆర్. నరసింహన్ అడగ్గా శ్రీ హాథీ ప్రస్తుతంవున్న రేట్లకంటె తగ్గగలవనీ, ఉత్పత్తికయ్యే ఖర్చును బట్టి రేట్లను నిర్ణయిస్తారని చెప్పారు.

అఖిల భారత సూపర్-గ్రిడ్ సెమినార్‌కు అన్ని రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారనీ, ఆల్ ఇండియా సూపర్‌గ్రిడ్ నిర్మాణంపై అన్ని రాష్ట్రాలు అంగీకరించినవనీ శ్రీ తిరుమలరావుకు, శ్రీ త్యాగికి మంత్రి చెప్పారు.

ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు

విశాఖపట్నం, డిసెం 7

స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘము ఎన్నికలు గత శనివారం నాడు శ్రీ డి. వి. నారాయణరావు (ప్రధానోపాధ్యాయుడు) అధ్యక్షతన జరుపబడినవి. ఈ దిగువవారు ఎన్నికైరి:

అధ్యక్షులు: శ్రీ పి. బస్వరాజ్, ఉపాధ్యక్షులు: శ్రీ కె. బాలయ్య, కార్యదర్శి: శ్రీ ఎం. వి. శాస్త్రి, సంయుక్త కార్యదర్శి: శ్రీ టి. నారాయణాచారి, కోశాధికారి: శ్రీ ఎన్. కమలయ్య.

శ్రీ పి.వి. రామకృష్ణారావు యింట దొంగతనం

హైదరాబాద

విజయవాడలో ఆటోమాటిక్ టెలిఫోన్ ఏర్పాటు

మరోమూడేళ్ళలో ఏర్పాటునకు అవకాశం

విజయవాడ, డిసెం 7

విజయవాడలో ఆటోమాటిక్ టెలిఫోన్‌ను ఏర్పాటు చేయడానికి ఇంకా మూడేండ్లు పట్టవచ్చునని దీనికి ముఖ్య కారణం తగిన వసతి. పరికరాలు లేకపోవడం అని ఆంధ్రప్రాంత టెలిగ్రాఫ్ డైరెక్టర్ శ్రీ కె.వి. శ్రీనివాసన్ ఇక్కడ అన్నారు. బెంగుళూరులోని హిందూస్థాన్ టెలిఫోన్ ఫ్యాక్టరీనుండి ఇక్కడకు పరికరాలు సరఫరా కావలసి ఉంది.

పనివారలకు సిబ్బందికితగిన గృహ వసతి విషయం ముఖ్యముగా విజయవాడ, గుంటూరు, విశాఖపట్నాలలో ఏర్పాటుచేసే విషయం త్వరితముగా ఆలోచిస్తున్నామని కాని ముఖ్యంగా జల సేకరణయే అడ్డంకిగా ఉన్నదని ఆయన అన్నారు.

జాతీయ విద్యార్థి సైనికదళం 12వ వార్షికోత్సవం గతఆదివారం ఇక్కడ జరిగింది. దాదాపు 6 వందల మంది బాల బాలికలుపాల్గొన్న సైనికవిన్యాసానికి లెఫ్టినెంట్ శ్రీ వి.వి.జి.కె. శాస్త్రరావు నాయకత్వం వహించారు. శ్రీ అజిత్‌సింగు సైనిక వందనము స్వీకరించారు.

పచ్చేసంవత్సరం రాష్ట్రి ఎరువు కోటా పెంపుదల

శాసనసభలో మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటన

హైద్రాబాద్, డిసెం 6

రాష్ట్రమందు ఎరువుల పంపిణీవిషయం ప్రభుత్వ పరిశీలనలో యున్నదని రాష్ట్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో తెలిపారు. ఈ విషయాన్ని తాను, ప్రణాళికా మంత్రి, సహకార మంత్రి కలిసి పరిశీలిస్తున్నట్లు వారు వెల్లడిచేశారు.

శ్రీ విశ్వేశ్వర్ రావు (కమ్యూ) అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి పై విషయాన్ని తెలిపారు.

రాష్ట్రమునకు ఎరువుకోటా హెచ్చు చేయు విషయమై కేంద్రప్రభుత్వం కోరిందని, వారు యీ విషయాన్ని సానుభూతితో పరిశీలించునట్లు హామీ యిచ్చారని, వచ్చే సంవత్సరం కోటా హెచ్చుచేయబడగలదని మంత్రి చెప్పారు

జిల్లా పరిషత్తులకు, పంచాయత్ సమితులకు ఎరువుల పంపిణీ బాధ్యత నొప్పజెప్పినప్పటినుండి పంపిణీ విషయంలో సాధించబడిన అభివృద్ధులను నివేదించుటకై జిల్లా అధికారులుకోరబడినారని వాటికై ప్రభుత్వం నిరీక్షిస్తున్నదని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

శుక్రవారం డిసెంబర్ 9

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, దేవీస్తుతి, 7-00 తె-వా, 7-15 ఎస్. వంకజమ్, 7-40 గాంధీకథ, 8-00 ఆం-వా 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 స్త్రీ సంసార్ (హిందీ). 1-30 బేగం అక్తార్, రసూల్ బాయి, నిర్మలా దేవి, 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 మాధ్యమిక పాఠశాలలకు. (విజయవాడ నుండి రిలే). 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గాంధీకథ (హిందీ), 7-30 కర్ణాటక సంగీత కచేరీ, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 విజయవాడ వలె, 9-45 సుగమ్ సంగీత్, 10-00 నిఖిల్ జెనర్జీ సితార్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 1-00 ఎస్. వంకజం, 1-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 వీణ: నీలయ విద్వాంసుడు, 2-20 సంగీత గోష్ఠి: వి.వి. రామమూర్తి, జయలక్ష్మీనారాయణ్, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎ వలె 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము నీలాటి రేవు స్త్రీల కార్యక్రమము ప్రణాళికా గేయము, గ్రామాలలో సాంఘిక సందేశం, విముక్త జాతుల స్త్రీ సందేశ కేంద్రం- నీశానగరము, జానపద గేయ శిక్షణ, రంగులరాట్నం పిల్లల కార్యక్రమము, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, విశేషాలేమిటి? చేయంగలవిన్న పాలు, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 భక్తిమకరంద: భద్రాచల ముద్రసంకీర్తనలు, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ వలె, 7-40 గాంధీ కథ-భజన్ (హైద్రాబాద్ నుండి రిలే), 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము- మానసిక ఆరోగ్యం పరిచయ సంభాషణ, వినోదాలవీరయ్య, 1-00 పి. భువనేశ్వరరావు: వీణ, 1-30 లలిత సంగీతం, 1-50 తె.వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 శ్రోతలు కోరిన పాటలు, 3-45 మాధ్యమికపాఠశాలలకు, 4-15 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 మద్రాసు వలె. 9-00 ఆం.వా, 9-15 త్యాగరాజ కృతి సమామ్నాయము: ఎం. బాలమురళీకృష్ణ, 9-30 వార్తానము ద్రౌపది మానసంరక్షణ రంగస్థల నాటకమునుండి ఒక ఘట్టం- రచన: ఊటుకూరి సత్యనారాయణ రావు, 9-45 పి. భువనేశ్వర రావు: వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కాంగో సామరస్య సంఘంనుండి యు.ఎ.ఆర్. ఉపసంహరణ

కైరో, డిసెం 7

కాంగో సామరస్య సంఘం నుండి ఐక్య అరబ్ రిపబ్లిక్ ఉపసంహరించుకుంటూ ప్రకటించింది. కాంగోసామరస్య సంఘం ఎప్పుడు కాంగోకు పంపబడేది అనిశ్చితంగా ఉండటం వలన ఐక్యఅరబ్ రిపబ్లిక్ ఈ నిర్ణయాన్ని ప్రకటించింది.

కర్నూలు - చిత్తూరు ఎక్స్‌ప్రెస్ బస్‌సర్వీసు

(మా. వి.)

కర్నూలు, డిసెం 7

కర్నూలు నుండి చిత్తూరుకు ఎక్స్‌ప్రెస్ బస్సు నడిపే విషయము రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ ఏర్పాటుచేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తున్నది. మరియు అనంతపురము, కదిరి, మదనపల్లి, పుంగనూరు ద్వారా చిత్తూరుకు ఏర్పాటుచేస్తే చిత్తూరు, అనంతపురం జిల్లాల ప్రజలకు ఆంధ్రరాజధాని హైద్రాబాదుకు వెళ్ళేందుకు సులభమని జిల్లా కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్. వి. శేషాద్రి విజ్ఞప్తి పత్రికు త్వానికి చేస్తున్నారు.

జిల్లా స్థాయిలో బస్సు ప్రయాణికుల సంఘమును జనవరిలో ఏర్పాటు చేయుటకు ప్రయత్నిస్తున్నట్లు కూడా శ్రీ శేషాద్రి పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయిలో బస్సు ప్రయాణికుల సంఘము నుండి ఒక ప్రతినిధిని ఎన్నుకొని రాష్ట్రరోడ్డు రవాణా సంఘ ప్రతినిధులలో ఒకరుగా నిర్ణయించాలనీ, అలాగే జిల్లా స్థాయిలో కూడా రోడ్డురవాణా సంఘంలో ఒకరిని నియమించాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు శ్రీ శేషాద్రి అన్నారు.

అందువల్ల అనధికార వర్గాలనుండి రోడ్డురవాణాల్లో సంఘాల్లో కూడా ప్రాతినిధ్యంవున్నట్లుంటుందని, అయితే ఈప్రాతినిధ్యంలో శాసనసభ్యులు, శాసన మండలి, లోకసభ సభ్యులు, జిల్లా పరిషత్తు సభ్యులు గానివారినే నియమించాలనీ కూడా తెల్పారు.

ఇందుకై తీర్మానమును గురించి రాష్ట్రస్థాయిలో బస్సు ప్రయాణికుల మహాసభలో తీర్మానించే సన్నాహాలు చేస్తున్నట్లు శ్రీ శేషాద్రి వెల్లడించారు.

కర్నూలు మున్సిపల్ సమావేశములో ప్రతిపక్షాల వాకౌట్

(మా. వి.)

కర్నూలు, డిసెం 7

కర్నూలు పురపాలక సంఘ సమావేశము గత 5న ఉపాధ్యక్షుడు శ్రీ బి. పిరారెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశ ప్రారంభంలో ప్రతిపక్ష సభ్యులు సమావేశము ఏర్పాటుచేయరాదని దానికి కారణము అధ్యక్షుడు శ్రీమహబూబ్ అలీఖాన్ రాజీనామా యేనని కోరగా అధికారపక్ష సభ్యులు ఈ సమావేశము చట్టరీత్యా న్యాయమని సమావేశాన్ని కొనసాగించారు.

అందువల్ల ప్రతిపక్ష సభ్యులు 16 మంది సమావేశం నుండి వాకౌట్ చేశారు. 32 మందికిగాను 28 మంది హాజరైనారు. ఇదివరలో అధ్యక్షునిగా పోటీచేసిన శ్రీ పి.ఆర్. కృష్ణారెడ్డి ప్రతిపక్షం వారి వాకౌట్‌లో చేరకుండా సమావేశంలో పాల్గొన్నారు.

తర్వాత ఇదివరలో మిగిలిన ఎజెండాలోని విషయాలను చర్చించారు.

ప్రతిపక్ష సభ్యులలో ముఖ్యులైన ఒకరు మా విలేఖరితో మాట్లాడుతూ ఈ సమావేశ విషయముపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడానికై ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటుచేసి రాయబారం వెళ్ళాలని నిశ్చయించినట్లు తెల్పారు.

శ్రీ రాజేంద్రప్రసాదు జయంతి

పామర్రు, డిసెం 7

శ్రీ భారతీ సమితి ఆధ్వర్యమున 3వ తేదీన శ్రీ దత్తాత్రేయ పాఠశాలలో భారతదేశాధ్యక్షులు శ్రీ బాబూ రాజేంద్ర ప్రసాద్ 77వ జన్మదినోత్సవం జరిగింది. సభకు శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు చాగంటి శరభయ్య, టి. వీరాంజనేయులు శ్రీ రాజేంద్ర ప్రసాద్ ఉత్తమగుణములను శ్లాఘించి జోహారు లర్పించారు.

కర్నూలులో జనవరిలో ఖాదీ లఘుపరిశ్రమల ప్రదర్శనం

(మా.వి)

కర్నూలు, డిసెం 7

కర్నూలు పట్టణంలో జనవరి 26 నుండి ఖాదీ లఘు పరిశ్రమల ప్రదర్శనము దాదాపు ఒకమాసము ప్రదర్శించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నవి ఈ సందర్భంలో అంబరు చరఖా ప్రదర్శనము యేర్పాటు చేయవచ్చునని రాయలసీమ గ్రామ పరిశ్రమల సహాయ సంఘ కార్యదర్శి శ్రీ వి.ఎల్. నరసింహారెడ్డి తెలుపుతున్నారు.

శ్రీ సి.హెచ్. రెడ్డి ఈపర్యాట్లకై కార్యనిర్వాహకుడుగా నియమింపబడినారు. వినోద, నృత్య ప్రదర్శనాల ఏర్పాట్లకై శ్రీ ఆర్.వి. శేషాద్రిని నియమించారు. త్వరలో ప్రత్యేక కార్య నిర్వాహక సంఘం ఏర్పాటు చెయగలదు.

పి.సి.సి. అధ్యక్షునివద్దకు వరంగల్ కాంగ్రెసు ప్రముఖుల రాయబారం

హైద్రాబాద్, డిసెం 7

"ఆంధ్రలోను - తెలంగాణమందలి కొన్ని జిల్లాలలో, పురపాలక సంఘాలు, పంచాయతీ కమిటీల ఎన్నికలకు నిలబడే అభ్యర్థులకు కాంగ్రెసు సంస్థ పక్షాన టిక్కెట్లిచ్చేపద్ధతి లేదని, అయితే వరంగల్లు మరికొన్ని జిల్లాలకు కాంగ్రెసు సంస్థ పక్షాన అభ్యర్థులకు టిక్కెట్లిచ్చేపద్ధతి అమల్లో వుండటమువల్ల, కాంగ్రెసు కార్యకర్తల్లో అనైక్యత ప్రబలుతూ, కాంగ్రెసు అభ్యర్థులు ఓడిపోవటానికి కారణ భూతమౌతున్నదని ఈపద్ధతిని తీసివేసి ఆంధ్రప్రదేశ్ కంతటికి ఒకే విధానాన్ని అమలుపర్చవలసిందిగా శాసనసభ్యులు శ్రీ టి. హయగ్రీవాచారిగారు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు.

వరంగల్ జిల్లా ప్రముఖ కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ హయగ్రీవాచారి నాయకత్వాన నేటిరాత్రి ప్రదేశ్ కాంగ్రెసుకు అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నికైన శ్రీ పళ్ళంరాజును సందర్శించారు.

శ్రీ రాజు ఈ విషయములో ఆలోచిస్తామని, కమిటీ ముందుంచుతామని హామీ నిచ్చారు. ఆతర్వాత రాజకీయ బాధితులకు కేటాయించే భూముల గురించి ప్రశ్నించగా శ్రీ రాజు ప్రస్తుతము అడవుల్లో భూములిచ్చే ఆలోచనలు లేవని, ఆంధ్రప్రదేశ్‌కు 34 వేల చదరపు మైళ్ళ అడవి వుండటానికి బదులు 22వేల వరకే వుందని ఇప్పుడున్న పద్ధతులు ఇకముందుంచే 25 సంవత్సరాలలో అడవికొరత ఏర్పడుతుందని, అడవిని పేంచే ఆలోచనలు ప్రస్తుతము తమ ముందు వున్నదని అన్నారు.

వరంగల్ పాలనరఫరా కేంద్రము మార్చివరకు స్థాపితము అవుతుందని తాము 15వ తేదీన అచటికి వచ్చి ప్రాథమిక కార్యకలాపాలన్నీ పూర్తి చేస్తామనీ అన్నారు. కాంగ్రెసుకార్యకర్తలకు విభేదాల విస్మరించి సంస్థ అభివృద్ధికి సర్వ విధాలాకృషి చేయాలన్నారు. ఆనాడే సంస్థ సర్వతోముఖ వికాసమంది అన్ని విధాలా ప్రజలకు సేవచేయ కలుగుతుందని ఆనాడే కార్యకర్తలు ప్రజల విశ్వాసాన్ని చూరగొంటారని శ్రీ రాజు కార్యకర్తలకు చెప్పారు. కాంగ్రెసు కార్యకర్తలనుండి వచ్చే న్యాయమైన విషయాలపట్ల తమ పూర్తి సహకారముంటుందని అన్నారు.

సేద్యపు నీటిపథకాలు

రాబడి పెంపొందించేందుకు చర్యలు

న్యూఢిల్లీ, డిసెం 7

సేద్యపు నీటి పథకాలద్వారావచ్చే ఆర్థిక రాబడిని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవలసిందని ప్రణాళికా సమితి రాష్ట్రప్రభుత్వాలకు ఒక లేఖ వ్రాసిందని కేంద్ర ఇరిగేషన్, విద్యుత్ శాఖ ఉపమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ లోకసభలో పేర్కొన్నారు. ఆ లేఖలో క్రింది సూచనలుకూడాఉన్నాయని ఆయన తెలియ జేశారు.

1. నీటి వనరులవల్ల దిగుమతి అయ్యే ఫలసాయము విలువ పెరుగుతున్నా, వాటి నిర్వహణ ఖర్చులు కూడా చాలా ఎక్కువయినా, నీటి తీరువారేట్లు తదనుగుణ్యంగా పెరగలేదు. అందువల్ల వాటిని పెంచాలి.

2. సేద్యపు నీటిసౌకర్యాలను వినియోగించుకున్నవారు మాత్రమే నీటి తీరువారేట్లు కట్టాలన్న నిబంధనవున్న రాష్ట్రాలలో ఆసేద్యపు నీటి సౌకర్యాలు ఎంత విస్తీర్ణానికై తే కల్పించబడ్డాయో, అంత విస్తీర్ణములో వున్న భూములపైనా, వారు ఆనీటిని ఉపయోగించుకున్నా లేకపోయినా నిర్బంధముగా నీటి సెస్సు విధించాలి.

ఈ విషయమై వివిధ రాష్ట్రప్రభుత్వాలవద్దనుంచి ఇంతవరకూ అందిన జవాబులనుకూడా ఆయన సభకు సంగ్రహముగా తెలియ జేశారు.

లండన్ ప్రదర్శనలో భారతీయ వస్తువులు

లండన్, డిసెం 7

లండన్‌లో రాయల్ కామన్వెల్తు సొసైటీలోజరుగుతున్న ప్రదర్శనలో భారతదేశములో కుటీర పరిశ్రమలలో తయారైన వస్తువులను ప్రదర్శించుతున్నారు. కామన్వెల్తు, పార్టనర్‌షిప్ అసోసియేషన్ లిమిటెడ్ ఏర్పాటు చేసింది. ఈప్రదర్శనను. చాలాకామన్వెల్తు దేశాలనుంచి వచ్చిన వస్తువులను ప్రదర్శించుతున్నారు. ప్రారంభోత్సవములో లండన్‌లో భారత హైకమీషనరు వాడిజ్వసలహాదారు శ్రీ ఎస్. కృష్ణమూర్తి పాల్గొన్నారు.

హౌరా ఎక్స్‌ప్రెస్‌లో మొదటి తరగతి త్రూ బోగీ

బొంబాయి, డిసెం 7

హైద్రాబాద్-హౌరా ఎక్స్‌ప్రెస్‌లో 1961 జనవరి 1 నుండి మొదటి తరగతి త్రూబోగీ సౌకర్యం కల్పించబడుతున్నది.



మెసర్స్ శ్రీల్వసూర్యనారాయణ
మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, డిసంబర్ 7

(క్వింటల్ ధరలు)

నానకరాంలు	50-10 53-50
గర్కులు	42-80 43-70
పాలకుర్లు	51-00 66-10
24 నంబర్లు	64-30 66-10
బంగారుతీగెలు	60-50 65-20
గుజ్జులు	53-00 61-70
గొట్టెమియ్యం	40-10 43-20
కుసుమమియ్యం	57-50 58-50
దొడ్డమియ్యం	48-50 50-90
వెంకరు	52-00 55-00
సాంబర్లు	63-50 65-80
కొత్తసాంబర్లు	56-00 58-50
నూకలు	31-20 42-00
వరంగల్ సాం॥	72-00 73-00
బన్సీగోధుమలు	60-00 62-00
కుస్మలు	65-00 66-00
కందులుపెద్దవి	39-00 43-00
కందులు చిన్నవి	34-00 40-00
మినుములు	41-00 45-50
పెసగలు	44-00 48-00
తెల్లం కొ॥	35-00 50-00
పెసళ్ళు కొ॥	45-00 48-00
తెల్లజొన్నలు	43-00 47-50
పచ్చజొన్నలు	31-00 33-00
మిరపకాయలు	120-00 175-00
పసుపు	106-00 108-00
ఉల్లిగడ్డ కొ॥	22-00 27-50
చింతపండు కొ॥	42-00 95-00
నల్ల పులువలు	34-00 35-00
తెల్లనువ్వులు	110-00 120-00
నర్దలు	40-50 42-00
పెద్ద కందిపప్పు	60-70 62-50
చిన్న కందిపప్పు	53-50 58-20
సెనగపప్పు	53-50 57-20
పెసరపప్పు	58-20 59-85
మినుపపప్పు	62-50 64-30
ఆముదాలు	67-00 67-50
లంకపిండి	41-10 41-90
ఇలాతిదాన చ॥ 1కి	70-00 73-00
యెర్రనువ్వులు	108-00 111-00
యెర్ర బొబ్బర్లు	5-000 5-50

క్విట్‌లో ధరలు

అల్లం	5-000 55-00
యెల్లిగడ్డ	3-00 5-00
పల్కునూనె	18-30 18-45
ధనియాలు కొ॥	75-00 89-000
శర్బతి గోధుమలు	69-00 70-00
లంకపప్పులు	37-51 39-30
యెర్రగోధుమలు	48-00 51-00
పత్తిగింజలు	35-70 36-60
శర్బతీలు	68-00 70-00
లంకపప్పు	37-50 38-40

ఈప్రకారము యీరోజు అయిన రలు వ్రాయించాము. గిట్టిన సరుకులు పవచ్చును; తెప్పించుకో వచ్చును.

అంధుల సహాయానికై నిధి ఏర్పాటు

హైద్రాబాద్, డిసెం 7

"కన్నులులేని కనిగుందులని కనికరించవలసిన బాధ్యత ప్రభుత్వానికి కలదు. కాని స్థానిక అంధుల సంఘము చేస్తున్న కృషి అపారమని" గత 4వ హైద్రాబాదులో అంధుల సహాయార్థమై ఈజిప్షియన్ కళాకారి కుమారి లైలాలతీఫ్ నృత్య ప్రదర్శనానికి అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తెల్పారు.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, ప్రణాళిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి, మాజీ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యన్. నరోత్తమరెడ్డి రాగానే నాగర కర్నూలు శాసనసభ్యులు శ్రీ జనార్ధనరెడ్డి, శ్రీబాలయ్య స్వాగతం తెల్పారు.

తర్వాత శ్రీ బాలయ్య ఈ సంఘ అవశ్యకతను గురించి స్వాగతములో తెల్పారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అంధులకోసం ప్రభుత్వము తప్పక కొంత ధనాన్ని కేటాయిస్తుందని వాగ్దానము చేశారు. హైద్రాబాదులో అంధులకు చేతివృత్తులతోపాటు కళ, సంగీతము నేర్పుతారు.

"సాంఖ్య కారికలు" ఆవిష్కరణోత్సవం

విజయవాడ, డిసెం 7

శ్రీ తెన్నేటి విశ్వనాథంచే అనువదించబడిన "సాంఖ్య కారికలు" అనే గ్రంథాన్ని మొన్న 5వ తేదీన సరస్వతీ సామ్రాజ్యంవారు ఏర్పాటు చేసిన సభలో ఆచార్య శ్రీ పింగళి లక్ష్మీకాంతం ఆవిష్కరించారు. శ్రీ విశ్వనాథం చేసిన కృషిని శ్రీలక్ష్మీకాంతం ప్రశంసించారు. శ్రీ జటావల్లభుల పురుషోత్తం సాంఖ్యయోగాన్ని వివరించారు.

శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య అభినందనలు తెల్పారు.

డిసెంబరు 11న అసెంబ్లీ వాయిదా

హైద్రాబాదు, డిసెం 7

శీతకాల సమావేశాన్ని నవంబరు 28న ప్రారంభించిన ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ సమావేశాలు డిసెంబరు 11న వాయిదా పడుతాయని స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు నేడు సభలో ప్రకటించారు. అవసరమయితే సభ చివరిరోజున మధ్యాహ్నంకూడ సమావేశమై నిర్బంధ ప్రాథమిక విద్యా బిల్లును ఆమోదిస్తుందనిఆయనన్నారు.

కలప వర్తకుల వార్షికోత్సవం

విజయవాడ, డిసెం 7

విజయవాడ కలప వర్తకుల వార్షికోత్సవం రాజమండ్రి చాంబర్ ఆఫ్ గోదావరి మర్చంట్సు సంఘ అధ్యక్షులు శ్రీ సి.వి. రామమోహనరావు అధ్యక్షతన మొన్న ఆదివారం నాడు జరిగింది. కార్యదర్శి శ్రీ తమ్మిన గోపాలరావు నివేదిక చదివారు. శ్రీయుతులు గోపు వెంకట మురళీకృష్ణ ఆర్య, కొండిశెట్టి సూర్యనారాయణ, పాతూరి కుటుంబరావు, కొల్లిపరసత్యనారాయణ, దిగవల్లి శేషగిరిరావుగార్లు ప్రసంగించారు.

శ్రీయుతులు కొల్లిపర సత్యనారాయణ అధ్యక్షులుగాను, ఉపాధ్యక్షులుగా శ్రీ కొల్లిపర సూర్యనారాయణమూర్తి, కార్యదర్శిగా శ్రీ తమ్మిన గోపాలరావు, సహాయకార్యదర్శిగా శ్రీగబ్బటగురునాథం, కోశాధికారిగా శ్రీ భోగవల్లి అప్పారావుగార్లు ఎన్నికైనారు. మరో ఆరుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

(స్వ. వి.)

కృశ్చేవ్‌కు ఫ్లూ

మాస్కో, డిసెం 7

రష్యా ప్రధాని నికిటా కృశ్చేవ్ గత వారాంతం నుండి ఇన్‌ఫ్లుయంజా వ్యాధి సోకి మంచంలోనే గడుపుతున్నట్లు తెలుస్తున్నది. ఆతనికి కొద్దిగా జ్వరం కూడా తగులుతున్నదట.

18 వ సంయుక్త వారము
పి. వి. వి. యస్. యమ్. వారి

భక్త విక్రమార్క

శాయ్ టాకీస్- బొల్లారం
నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30.
రీగల్ ఖైరతాబాద్.
నేడు 2 ఆటలు: 6-00, 9-30
మరియు హైహింద్- సూర్యాపేట్
ప్రేమ్- నల్గొండ.
— అమర్ పిక్చర్స్ విడుదల.

పట్టపగలు దోపిడి

ఆగ్రా, డిసెం 7

రైఫిల్స్, యితర ఆయుధాలు ధరించిన సుమారు 20 మంది దొంగలు బందిపోటు దొంగలు ఫతేపూర్ సిక్రీ సమీపములోని దుర్గా గ్రామములో పట్టపగలు దోపిడీ చేశారు వీరు ప్రఖ్యాత గజదొంగ లఖన్ జట్టుకు చెందినవారు.

బందిపోటు దొంగలు రు. 6,000 లతో పరారీఅయినారు.

ఆగ్రా జిల్లాలో యిదేజట్టువారు యీ వారములో యింతకు ముందొక దొంగతనం చేశారు.

హైద్రాబాద్ పిలుపు
(హైద్రాబాద్‌లో వేళల మార్పును గమనించండి)
మీ బాధల నివారణ కొఱకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని సంప్రదించండి.

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగుదీర్ఘ వ్యాధుల నిర్మూలనకు-
హైద్రాబాదు నందు ప్రతి నెల 10 వ తేదీ (ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ మరియు సా॥ 4-0 నుండి 7-0 గం॥) శాఖ్‌మహాల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 5591)
పై సమయముల గమనించి వారి సలహాపొందండి.
నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.
NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

నేడే ప్రారంభం:
దేవదాస్
(తెలుగు)
(కొత్త ప్రింటు)
తా॥ నాగేశ్వరావు, సావిత్రి.
జగత్ టాకీస్
సైదాబాద్.
(Nima)



ఉషా
మిషనుపై ఉల్లాసంగా కుట్టవచ్చును
ఇండియాలో ఉత్తమమైన కుట్టు మిషను
నగదు లేక వాయిదాల పద్ధతిపై పొందగలరు.
తయారుచేయువారు:-
ది జై ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్., కలకత్తా.
ఇండియాకు సోల్ అమ్మకపు ఏజంట్లు:-
మెసర్స్: ఏజంట్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్
-: డిస్ట్రిబ్యూటర్లు :-
—సథూలాల్ జి—
గన్‌ఫౌండ్రి హైద్రాబాద్ ఫోన్: 6119 | రాష్ట్రపతిరోడ్. సికింద్రాబాద్ ఫోన్: 6415. | మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్. | నిజాంషాహి రోడ్, హైద్రాబాద్.
(A.A.)

6 వ సంయుక్త వారము
శ్రీసారథీ స్టూడియో వారి

కుంకుమ రేఖ
సావిత్రి, జగ్గయ్య, రేలంగి, బాలయ్య, డెయిసిఇరానీ.
దీపక్ హైద్రాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్ | శ్రీనివాస్ వరంగల్
నేడు 2 ఆటలు: 6-15, 9-30.
(Nima) —నవయుగ రిలీజ్.

నేడు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.
కన్యాశుల్కమ్
తా॥ సావిత్రి, రామారావు, జానకి, సి. ఎస్. ఆర్. సూర్యకాంత.
కమల్ టాకీస్- చాదర్‌ఘాట్.

నేటి రాత్రి | నేటి రాత్రి
మంజీరాఫిల్మ్స్ (ప్రైవేట్ లిమిటెడ్) సమర్పించు
* చివరకు మిగిలేది *తెలుగు
సాగర్ హైద్రాబాద్. ఆటలు: 2-30, 6-00, 9-30. | మనోహర్ సికింద్రాబాద్ 6-00 మరియు 9-30 గం॥
రామా- వరంగల్.
(Trupix) —విజయవిడుదల.

జంటనగరములలో 6 వ సంయుక్త వారము!

సదరన్ మూవీటోన్స్‌డీ లక్స్ ఫిలిమ్స్‌చే సమర్పించబడినది

బాగ్దాద్ గజదొంగ

(తెలుగులో)

కృష్ణాటాకీస్ (గ్లాడ్ హౌస్ లో)

నేడే మ॥ 2-30 గం. మ్యాటినీ

జమ్‌ఖుద్‌మహల్ హైద్రాబాదు — అజంతా సికింద్రాబాదు

ఆటలు: 6-00, 9-30 గం॥

—వాణి ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

స్వర్గావకాశము

ఆఖరి వేలం

ఉస్మాన్‌గంజ్ ఎదుట సిమెంట్ రోడ్డుపైగల నెం. 5-3-633 రెండం తస్తుల బంగ్లా ప్రతి నెలకు 350/- కి బాయ వచ్చునట్టి దానిని 11-12-1960 ఆదివారం ఉ॥ 10-0 గం ఆఖరి వేలం వేయబడును.

సూఫీ బ్రదర్స్ అండ్ గుడ్‌విల్ ప్రాపర్టీ

ఆక్షనీర్స్, జాంబాగ్‌రోడ్, అశోక్‌టాకీస్ సమీపమున రిజిష్టర్డు నెం. 887 A. A.

రేపు సా॥ 3-00 గం॥ మ్యాటినీతో ప్రారంభం

కృష్ణా పిక్చర్స్ వారి

వేసంగిరాజు కథ.....

మాటలు-పాటలు శ్రీశ్రీ — సంగీతం పామర్తి

శ్రీ ఫిలిమ్స్ రిలీజ్

దీపక్ హైద్రాబాద్. — రాజేశ్వర్ సికింద్రాబాద్.

(Nima) —శ్రీ ఫిలిమ్స్ విడుదల.

రేపు సా॥ 2-30 గంటలకు బ్రహ్మాండమైన విడుదల

ఆంధ్ర దేశంలోని మహత్తర పుణ్యక్షేత్రమగు విజయవాడ కృష్ణానదీ తీరమున, ఇంద్రకీలాద్రి శ్రేణిలో వసించు కనకదుర్గామాత మహిమ నరూపించు మహోజ్వల కథావస్తువు.....

విఠల్ ప్రొడక్షన్సువారి:

కనకదుర్గ పూజ

(తెలుగు)

తా: కాంతారావు, రాజసాల, ముక్కామల, సత్యనారాయణ, బాలకృష్ణ, కృష్ణకుమారి, మీనాకుమారి, అన్నపూర్ణ, ఆదోనిలక్ష్మి.

కథ, దర్శకత్వం: బి. విఠల ఆచార్య. — సంగీతం: రాజన్, నాగేంద్ర.

కమల్ చాదర్‌ఘాట్. — రాహత్ ముషీరాబాదు. — చిత్ర సికింద్రాబాదు. — లక్ష్మి వరంగల్.

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

కమల్ టాకీసులో ప్రతిరోజు మ్యాటినీతో ఒక వారంమాత్రమే చూపబడును

(Nima) — పూర్ణారిలీజ్.

Edited Printed and Published dy N. Narotham Rebby M.A. for the Golkonda Publication Limitd At the Golkonda Printing Prees Hyderabad (A. P.)

పొగాకు నాణ్యత, ఉత్పత్తి అభివృద్ధికి కృషి

భారత కేంద్ర పొగాకు సంఘ సమావేశంలో డాక్టర్ పటేల్ అధ్యక్షోపన్యాసం

హైద్రాబాదు, డిసెంబరు 7

రసాయనిక ఎరువులను భూమిలో బాగా లోతుగా వేయడం, ఎకరాకు సరిపడ్డ నత్రజని ఎరువు వాడుక చేయడం, వేసవిలో బీడి పొగాకుకు లోతుగా దున్నడం, భారత కేంద్ర పొగాకు సంఘం సాధించిన విజయాలలో కొన్ని అని భారత ప్రభుత్వ వ్యవసాయ కమీషనరు డాక్టర్ జె. యస్. పటేల్ ఈ ఉదయం స్థానిక జ్యూబిలీ హాలులో జరిగిన కేంద్ర పొగాకు సంఘం 28వ వార్షిక సమావేశ అధ్యక్షోపన్యాసంలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి ఆ సమావేశాన్ని ప్రారంభించారు.

కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ ఆనంద్‌లోని వ్యవసాయ సంస్థ మేలు రకం విత్తనాలను, పొగాకు నారును సరఫరా చేసిన యితరులకు ఆధునిక పొగాకు సాగు పద్ధతులు, పదును చేయడం మొదలైన వాటిలో శిక్షణ యివ్వడం కేంద్ర పొగాకు సంఘం కొనసాగించిన కార్య కలాపాలలో ముఖ్యమైనవని డాక్టర్ పటేల్ పేర్కొన్నారు.

పొగాకు పరిశోధనలు, అభివృద్ధి మార్కెటింగు వ్యవహారాలను గురించి 5 ప్రాంతీయ భాషలలో సచిత్ర సాహిత్యాన్ని ప్రచురించి ప్రజలకు సమాచారాన్ని అందచేస్తున్నవనీ, ఇంగ్లీషు, తెలుగు, హిందీ, గుజరాతీల భాషలలో 5 త్రైమాసిక పత్రికలను ప్రచురిస్తున్నారనీ, పొగాకు ఎగుమతులు, దిగుమతులు, ఎకరావంట, ఉత్పత్తి, ఎక్సైజు టారిఫ్‌లు, ధరలు మొదలైన వాటికి సంబంధించి 1939 నుంచి 1959 వరకూగల సమాచారంలో "భారతీయ పొగాకు సమాచారం" అన్న ప్రచురణను, "పొగాకు దర్శినిని" ప్రచురించారనీ, దర్శినిలో ముఖ్యమైన దిగుమతి వ్యాపారులు, రైతులు, ఉత్పత్తి చార్లు, పదునుచేసే వారి చిరునామాలున్నాయనీ, పరిశోధకులు, విద్యార్థులకు ఉపయోగకరమైన "పొగాకుపటం" కూడా ప్రచురించారనీ తెలియచేశారు.

నాణ్యాన్ని పెంచడం ఎంతో ముఖ్యమనీ, విదేశాలలో భారతదేశపు పొగాకు అమ్ముడు పోవడానికి అది దోహదం చేస్తుందనీ, డాక్టర్ పటేల్ అన్నారు. ఉప్పు కలిసిన పల్లపు భూములలో పండిస్తున్న పొగాకు రంగు పోతోందనీ ఆ సమస్యను పరిష్కరించడం అవసరమనీ ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు. పొగాకు పంట ఆర్థిక ప్రాముఖ్యాన్ని గురించి ప్రస్తావిస్తూ, 1959 లో రూ. 19.9 కోట్ల విలువైన దాదాపు 8.7 కోట్ల పౌనుల పొగాకు ఎగుమతయిందనీ తద్వారా దాదాపు రూ. 54 కోట్ల ఆదాయం వచ్చిందనీ డా॥ పటేల్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో పొగాకు పంట విస్తరణ కార్యక్రమంచూస్తున్న ఉద్యోగినాయకత్వంక్రింద, వర్జీనియా పొగాకు పండించే రైతుల బృందాన్నొకదానిని వచ్చే మూడు, నాలుగు వారాలలోనూ ఉత్తరగుజరాత్‌లో విజాపూర్‌కు పంపాలనికూడా ఆయన సూచించారు. ప్రయాణపు ఖర్చులను ఇంపీరియల్ టొబాకో కంపెనీ భరిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి సమావేశాన్ని ప్రారంభిస్తూ, దేశంలో తయారయే మొత్తం సిగరెట్టు పొగాకులో నూటికి సుమారు 90వంతులు ఆంధ్రప్రదేశమే ఎగుమతిచేస్తోందనీ, ఆంధ్రప్రదేశ్ దేశంలో పొగాకును పైరుచేస్తున్న రాష్ట్రాలలో అగ్రగణ్యమైనదనీ, అందువల్ల కమిటీ కార్యకలాపాలలో తాను సహజంగా ఆసక్తివహిస్తున్నాననీ, అన్నారు. సంకరంకాని మేలి రకం విత్తనాలు, నారు సరఫరాచేసే పథకం ఫలితంగా, దేశంఅంతటా నాణ్యమైన పొగాకును పెంచడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఆసక్తికల వారందరికీ పొగాకును సాగుచేయడం, పదునుచేయడం ప్రాసెసింగ్ మొదలైనవాటికి సంబంధించిన ఆధునిక విధానాలలో కమిటీ శిక్షణ యిప్పించడం హర్షదాయకమనీ అన్నారు. వివిధ ప్రాంతీయభాషలలో మేలిరకం సాగువిధానాలు పరిశోధన ఫలితాలను వివరించే కరపత్రాలు తయారుచేయించి, రైతులకు ఉచితంగా పంచిపెడుతున్నందుకు మంత్రి కమిటీని అభినందించారు.

సమావేశాన్ని ప్రారంభించినందుకు శ్రీ రామచంద్రారెడ్డికి కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ వెంకటప్పయ్య ధన్యవాదాలు అర్పించారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి రాక

హైద్రాబాదు, డిసెం 7

భారతజాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ఈవేళ హైద్రాబాదు వచ్చారు. విమానాశ్రయంలో ఆయనకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పళ్ళంరాజు, మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ జె. వి. నరసింగరావు, శ్రీ వి.వి. రాజుప్రభృతులు స్వాగతమిచ్చారు. ...—

కాళిదాస జయంతి

సిద్దిపేట, డిసెం 7

సాహితీ వికాసమండలి పక్షమున సిద్దిపేట ఉన్నత పాఠశాలలో శ్రీ ఉమాపతి లక్ష్మీరాజశర్మ ఆధ్వర్యమున నవంబరు 27నకాళిదాస జయంతి ఉత్సవము సందర్భంగా "సాహితీ గోష్ఠి" ఏర్పరచబడినది. ఈ గోష్ఠిలో పలువురు సాహితీవేత్తలు, కవులు, రచయితలు, పాల్గొన్నారు. శ్రీయుతులు పి. గోపాలకృష్ణమూర్తి, కె. వెంకటాచార్యులు, రాజేశ్వరశర్మ, కె. రాజయ్య, కృష్ణమాచారి వి. నరసింహాచార్యులు, లోకేంద్రరావు, ఆంజనేయశర్మ, లక్ష్మీనారాయణ, విశ్వనాథశాస్త్రి డి. గోపాలకిషన్. సాంబయారాధ్యులు, కృష్ణాజిరావు, బి. రామచంద్రంగారలు మహాకవి కాళిదాస కవితా ప్రశస్తినిగూర్చి తెలుగు, సంస్కృతములో రచించినపద్యములు, గేయములు, ఇతర రచనలువినిపించిరి.

శ్రీయుతులు రామచంద్రరావు, యం ఈశ్వరచరణ్ పి. అనంతాచార్యులువేంకటరామయ్య పంతులుగారు కథానికలు, వ్యాసములుపఠించినారు.

సభాధ్యక్షులు కాళిదాసకృత పంచబాణ విలాసములోని శృంగార శ్లోకముల తెలుగు పద్య అనువాదములు చదివిరి.

బి. రామచంద్రంసమావేశ కర్తగారి కృతజ్ఞతలతో సభ సమాప్తమయ్యెను.

చిన్న మొత్తాల పొదుపు పథకాలవసూళ్లు

న్యూఢిల్లీ, డిసెం 7

1959-60లో ఆయా చిన్న మొత్తాల పొదుపు పథకాలక్రింద రూ. 84.31 కోట్లు వసూలయినట్లు ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరిసింహరాజ్య సభలో తెలియజేశారు.

చిన్న మొత్తాల పొదుపు కార్యక్రమాలు చూసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వాలు నియోగించిన సిబ్బందికి అయ్యే వ్యయాన్ని కేంద్రప్రభుత్వమూ రాష్ట్ర ప్రభుత్వాలు సరిసమానంగా భరిస్తాయనికూడా ఉపమంత్రి వివరించారు. శ్రీ బి. ఎన్. భార్గవా అడిగిన ప్రశ్నకు లిఖితముగా జవాబిస్తూ, ఆర్థికశాఖ ఉపమంత్రిపై సమాచారం తెలియజేశారు.

అధికార భాషపై ఉత్తర్వు

అధికార భాషపై రాష్ట్రపతి ఉత్తర్వులోని ఆదేశాలను అమలు జరిపేందుకు ఒక ముసాయిదా పథకం తయారుఅయిందని కేంద్రదేశీయాంగ మంత్రి శ్రీ జి. బి. పంత్ రాజ్యసభలో శ్రీ నవాబ్‌సింగ్ చౌహాన్ అడిగిన ప్రశ్నకు లిఖితంగా ప్రత్యుత్తరం యిస్తూ వెల్లడించారు.

ప్రాథమికోపాధ్యాయుల ఫెడరేషన్‌కు ఓటింగు హక్కు

అఖిలభారత ప్రాథమికోపాధ్యాయుల ఫెడరేషన్‌కు ఉపాధ్యాయుల నియోజకవర్గాలనుండి రాష్ట్రాల లెజిస్లేటివ్ కౌన్సిళ్లకు జరిగే ఎన్నికలలో ఓటుచేసే హక్కును ఇవ్వడం సమంజసం కాదని ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్ రాజ్యసభలో శ్రీ బి. ఎన్. భార్గవా అడిగిన ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ తెలియజేశారు.

హైకోర్టు న్యాయమూర్తులు

1959 అక్టోబరు లగాయతు దేశంలోని ఆయా హైకోర్టులలో మొత్తం 40 మంది జడ్జీలను నియమించడము జరిగిందనీ, రాష్ట్రం వెలుపలి నుంచి మొత్తం ముగ్గురు జడ్జీలను- ఇద్దర్ని గుజరాత్‌లోను, ఒకరిని కేరళలోను- నియమించారనీ, కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ జి. బి. పంత్ రాజ్యసభలో శ్రీ జస్వంత్‌రాయ్ కపూర్ అడిగినప్రశ్నకు జవాబుగా చెప్పారు.

రేపు సా॥ 2-30 నుండి విడుదల

రహస్యముగా వివాహముచేసుకొన్న వధూవరులవింత ప్రణయగాథ.

ఎం. ఆర్. ఎం. ప్రొడక్షన్స్

మావూరి అమ్మాయి

(తెలుగు)



తా: సావిత్రి, గణేష్, దేవిక

★

దర్శకత్వం: ఎ. భీమ్‌సింగ్

స్టుడియో: ఎ. వి. ఎమ్.

ఆంధ్రదేశములో సుమారు 20 కేంద్రములకు పైగా విజయభేరి మోగించుచున్న అద్భుత సాంఘిక చిత్రము.

లిబర్టీ ప్రకాష్ హైదరాబాద్ — అలంకార్ మంగల్‌హాట్, హైదరాబాద్ — సికింద్రాబాద్

మరియు రాజరాజేశ్వరి- వరంగల్

తీరందాజ్- కరీంనగర్ — రమేష్- నిజామాబాద్

(Trupix) —కర్నాటక ఫిలిమ్స్ విడుదల.

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయము

16 డిసెంబర్ 1960 శుక్రవారం సాయంత్రం నాల్గు గంటలకు చార్‌కమాన్‌లోని మున్సిపల్ కార్పొరేషన్ హాలులో వాయిదా వేయబడిన మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం 26 నవంబర్ 1960 నాటి నెం. 8 ఎజెండాలోని 21 నుండి 32 అంశముల పరిశీలనకై జరుగగలదు.

ఇట్లు

కార్యదర్శి హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖాధికారి కార్యాలయము, డివిజన్ మంచిర్యాల.

వేలము ప్రకటన

మంచిర్యాల అటవీశాఖలోని 1961 సంవత్సరపు కలప కోపుల వేలము పాటలు.

మంచిర్యాల అటవిశాఖలోనున్న మంచిర్యాల, చెన్నూరు, యెమన్‌పల్లి, లక్సెట్టిపేట రేంజులలోని కలప కోపుల వేలములు డిసెంబర్ 1960, 15 వ 16 వ తేదీలలో 1 గం॥కు మంచిర్యాల అటవీశాఖాధికారి కార్యాలయావరణలో నున్న ఆఫీస్ హాలులో జరుగును.

వేలము వేయబడు కోపుల పట్టిక, వేలము నిబంధనలు అటవీశాఖాధికారి కార్యాలయము మంచిర్యాలనుంచి పొందవచ్చును.

(సం॥) వి. యస్. శాస్త్రి.

అటవీశాఖాధికారి మంచిర్యాల.

సి. ఆర్. నంబరు 53844-ఇఎక్స్/60 వి.5

రెవిన్యూబోర్డు కార్యాలయం (ఎక్సైజు)
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు
తేది 8-12-1960

ప్రకటన

సి. ఆర్. నంబరు 28428/60 వి.5 తేది 27-9-1960 ప్రకటన ప్రకారము అందిన టెండర్లు ఇందుమూలముగా రద్దుచేయడమైంది.

దిగువపేర్కొన్న ప్రభుత్వ డిస్టిలరీలకు వాటికెదురుగా తెలిపిన మొత్తాలు ముడిపదార్థాలు సప్లయిచేసేందుకై మరల కొత్తగా టెండర్లు కోరబడుతున్నవి:

1. ప్రభుత్వ డిస్టిలరీలు, నారాయణగూడ
   1961 మార్చి ఆఖరులోగా రాష్ట్రేతర ప్రాంతాలనుండి 1960 పంటకి దొరికిన 8800 ఖండీల నాణ్యమైన మొహువాపువ్వులు. 1961 జనవరి 15 నుండి నిత్యం సప్లయిలు వుండాలి.
   (ఒక ఖండి 6 బెంగాల్ మణుగులకు సమానం)
2. ప్రభుత్వ మద్యపాన ఫ్యాక్టరీ, కామారెడ్డి, నిజామాబాదుజిల్లా:
   డ్రమ్ములలో 5800 ఖండీల మొలాసలు సప్లయిచేయాలి. 1961 జనవరి 15 నుండి 1961 ఏప్రిల్ ఆఖరువరకు సప్లయి నిత్యం వుండాలి. (1 ఖండి మొలాసలు 6 బెంగాల్ మణుగులకు సమానం) మొలాసలలో చక్కెర 55 నుండి 60 శాతం వరకు వుండాలి.

టెండర్లు పంపేవాళ్ళు గుల్ మొహువా లేక మొలాసలు ఎంత మొత్తం సప్లయిచేసేదీ ప్యాకింగ్, రవాణా, డిస్టిలరీల దగ్గర తూనికధ్యోఖర్చులతోసహా ఒక్క ఖండీ ఖరీదు ఎంతయిందీ వివరాలు సరిగా తెలియజేయవలసివుంది. డ్రమ్ములు ఎటూ సప్లయి దార్లకు వాపసు చేయబడతాయి గనుక వాటి ఖరీదులు వేయనవసరంలేదు పై రెండింటిలో ఏదీ సప్లయిచేయదలచుకున్న వారయినా, ఒక్కొక్క ఖండికి రు. 2ల చొప్పున మూలధనం రెవిన్యూబోర్డు (ఎక్సైజు) కార్యాలయంలో డిసెంబరు 15 నాటికి చెల్లించి, సీలువేసిన టెండర్లు రెవిన్యూబోర్డు (ఎక్సైజు) జాయింట్ సెక్రెటరీకి 16-12-60న మధ్యాహ్నం 12 గంటలకు దాఖలు చేయాలి. మొలాసలు సప్లయిచేసేవారు, ఒక్కొక్కదానిలో 2పౌనులు మొలాసలు గల రెండు నమూనా డ్రమ్ములు సీలుచేసినవి టెండర్లతోపాటు డిసెంబర్ 16న అందజేయాలి. మూలధనం నిమిత్తమై చెల్లించినట్లు రసీదు టెండరుతో పొందుపరచాలి. ఏడిస్టిలరీ కాడిస్టిలరీ విడివిడిగా టెండర్లు స్వీకరించటం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎక్సైజు కమిషనరు ఏకారణం చూపనవసరం లేకుండానే ఏదయినా టెండరును ఆమోదించనూవచ్చు. తిరస్కరించనూవచ్చు అన్నిటినీ తిరస్కరించనూవచ్చు.

ఇతర వివరాలన్నీ హైద్రాబాద్ లో స్టేషనురోడ్డులోవున్న రెవిన్యూబోర్డు (ఎక్సైజు) కార్యాలయంనుంచి ఆఫీసు వున్నరోజుల్లో పనివేళలలో తెలుసుకోవచ్చు.

(సం)
(జాయింట్ సెక్రెటరీ

రేపే బ్రహ్మాండమైన విడుదల!

ప్రఖ్యాత సంగీత దర్శకుడు నౌషాద్‌యొక్క శ్రావ్యమైన సంగీతమయ చిత్రము.

అత్యద్భుత సాహసకృత్యములతో నిండిన అసమాన కథావస్తువు!

దిలీప్‌కుమార్ & మీనాకుమారినటించిన మహత్తరచిత్రము!

రిపబ్లిక్ ఫిలిమ్స్ కార్పొరేషన్ సమర్పించు

కోహినూర్

తా: దిలీప్‌కుమార్, మీనాకుమారి, కుమ్‌కుమ్.

దర్శకత్వం: ఎస్. యు. సున్నీ — సంగీతం: నౌషాద్ — ఛాయాగ్రహణం: ఫరీదున్ ఇరాని

అశోక్- హైద్రాబాదు
శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30
ఉ॥ 10-0 నుండి మ॥ 12-0 మధ్యన
రు. 3/- 2-50, 2/- లకు మాత్రమే అడ్వాన్సు బుకింగ్.

జమ్‌ఖుద్- హైద్రాబాదు.
శుక్ర, శని, ఆది 5 ఆటలు:
ఉ॥ 9-0, మ॥ 12-15, 3-30, 6-30, 9-30.

అజంతా- సికింద్రాబాదు.
శుక్ర, శని, ఆది 4 ఆటలు:
12-15, 3-30, 6-30, 9-30 గం॥
ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.

అశోక్ & అజంతాలలో నూతనరేట్లు ప్రవేశపెట్టబడినవి.
రేట్లు: 0-50, 1-00, 1-50, 2-00, 2-50, 3-00

నైజాంలో భగవాన్‌దాస్ లక్ష్మీచంద్- సికింద్రాబాద్‌చే విడుదల.

కాంప్లిమెంటరీలు చెల్లనేరవు.